నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
09.01.2026

# పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- మండల పశు వైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి.

**నిలగిరి వార్త నారాయణఖేడ్ జనవరి 8:**

రైతులు పశు వైద్య శిబిరాలనుసద్వినియోగం చేసుకొని పశువులలో వచ్చే వ్యాధుల నివారణ అలాగే పునరుత్పత్తి సమస్యలు వివరించుకోవాలని నారాయణఖేడ్ మండల పశు వైద్యాధికారి డాక్టర్ జెసి క్రాంతి అన్నారు గురువారం నాడు మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నిర్వహించిన ఉచిత పశు వైద్య శిబిరంలో పాల్గొని పశువులకు గర్భస్థ పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి తగిన మందులను అందించారు ఈ సందర్భంగా గర్భకోశ వ్యాధులు పశువుల పోషణ సకాలంలో అందించే రోగ నిరోధక టీకాలు మరియు కృత్రిమ గర్భాదారణ టీకాలు మరియు లింగ నిర్ధారణ టీకాల గురించి రైతులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన దూడలను పరిశీలించి నెట్టల నివారణ మందులను వేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె సిద్దు ఉపసర్పంచ్ విజయేందర్ రెడ్డి గ్రామ పెద్దలు గోపాలమిత్ర సూపర్వైజర్ తుక్కారెడ్డి వి ఏ సూర్యకాంత్ గోపాల్ మిత్రులు కే నారా యణ సిహెచ్ మల్లేశం ఏ సాయిలు పి సంతోష్ కుమార్ పాడి రైతులు పాల్గొన్నారు.





# పంట పొలంలో ప్రజా నాయకుడు

- వ్యవసాయ పనుల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు

**నీలగిరి వార్త ప్రతినిధి**
**(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**



ఎప్పుడూ రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలతో బిజీగా ఉండే ప్రజా నాయకులు నేరుగా పంట పొలాల్లోకి దిగితే అది సమాజానికి ఒక బలమైన సందేశం. ఆ సందేశాన్ని కార్యరూపంలో చూపించారు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు....తన వ్యవసాయ క్షేత్రంలో స్వయంగా ట్రాక్టర్ నడిపి పొలం దున్నుతూ, వ్యవసాయ పనుల్లో పాల్గొన్న శంబీపూర్ రాజు రైతు జీవితాన్ని దగ్గరగా అనుభవించారు. వ్యవసాయం మాటలకే పరిమితం కాకుండా, చేతలతో చేయాల్సిన జీవన విధానం అన్న భావనను ఆయన ఈ సందర్భంగా చాటారు .రైతుల కష్టాలు, పంట పండించే శ్రమ, నేల విలువ ఇవన్నీ క్షేత్ర స్థాయిలో అనుభవించినప్పుడే పాలకులకు అర్థమవుతాయని శంబీపూర్ రాజు పేర్కొన్నారు. నాయకుడు అంటే కార్యాలయాల్లో కూర్చోవడమే కాదు, అవసరమైతే మట్టిలో కాళ్లు మోపి రైతుతో కలిసి నడవాలన్న ఆలోచనకు ఇది ప్రతీకగా నిలిచింది.యువత వ్యవసాయం వైపు ఆకర్షితులవ్వాలన్న ఉద్దేశంతో తాను స్వయంగా వ్యవసాయ పనుల్లో పాల్గొంటున్నానని, వ్యవసాయ రంగం భవిష్యత్‌కు బలమైన పునాదిగా మారాలని ఆయన ఆకాంక్షించారు.

# డైరెక్టర్ ఎం.తిరుమల రావుకు జి.ఎం రాధాకృష్ణ స్వాగతం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి డైరెక్టర్ ఎం.తిరుమలరావు గురువారం మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని గనులను సందర్శించారు. ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎన్. రాధాకృష్ణ డైరెక్టర్ ఎం.తిరుమలరావుకు ఘన స్వాగతం పలికారు. కే.కే.2 ఉపరితల ప్రాజెక్ట్ గని తోపాటుగా 28 మెగావాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ ను సందర్శించారు. పవర్ ప్లాంట్ యొక్క పూర్తి వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు చేసిన బి.ఈ.ఈ.ఎస్ బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా విధినిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పని విధానాన్ని మెరుగుపరుచుకోవడం గురించి అధికారులకు సూచనలు సలహాలు చేసారు. ఈ కార్యక్రమంలో బి.సీతారామం, వై.విజయ శేఖర్ బాబు, ఏరియా ఇంజనీర్ ఈ & ఎం బాలాజీ భగవతి జ, ఎస్.శ్రీనివాస్ ఏ.జి.ఏం ఎస్.టి.పి.పి, ఎం.కేశవరావు డీ.జీ.ఎం సోలార్ కార్పొరేట్, ఆర్.నరేష్ పాల్గొన్నారు.



# ఈవీఎం గోదాం ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రతి నెల నిర్వహించే తనిఖీల్లో భాగంగా గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ విక్టర్, ఆర్డీఓ వీణ, తహసిల్దార్ జనార్ధన్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బయటపడ్డ భారీ భూ కుంభకోణం..

# రూ. 2 వేల కోట్లు?

- హైదరాబాద్ శివారులో మరో భారీ భూ కుంభకోణం సంచలనం
- భారీ భూ స్కాంపై స్టాంపులు, మంత్రి పొంగులేటి తీవ్ర ఆగ్రహం







**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్ర రాజధాని నగరం అయిన హైదరాబాద్ శివారులో మరో భారీ భూ కుంభకోణం వెలుగు చూడటం సంచలనం సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మక్తా మహబూబ్పేట పరిధిలోని సర్వే నంబర్ 44 లో 43 ఎకరాల భూమి ఉంది. గమనించిన రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతు జాయింట్ సబ్ రిజిస్ట్రార్-2ని సస్పెండ్ చేశారు. ఈ భారీ భూ స్కాంపై స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేసేందుకు సహకరించిన అధికారి మధుసూదన్ రెడ్డిపై కేవలం శాఖాపరమైన చర్యలతో సరిపెట్టకుండా, అతనిపై తక్షణమే పీడీ యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపాలని అధికారులను ఆదేశించారు భూ కబ్జాలకు, నకిలీ రిజిస్ట్రేషన్లకు పాల్పడే అధికారుల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందనే

# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సబ్ ఇన్స్పెక్టర్

- నమోదైన కేసులో సహాయం చేస్తానంటూ లంచం డిమాండ్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

ఫిర్యాదుదారునిపై నమోదైన కేసులో సహాయం చేస్తానంటూ లంచం డిమాండ్ చేసిన వరంగల్ కమిషనరేట్‌కు చెందిన పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏసీబీ వలలో చిక్కాడు. వరంగల్ కమిషనరేట్ పరిధిలోని కేయూసీ రక్షక భట నిలయంలో పనిచేస్తున్న సబ్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రీకాంత్ మరియు అతని ప్రైవేట్ డ్రైవర్ ఎం.డి. నజీర్ లంచం తీసుకుంటూ తెలంగాణ అవినీతి నిరోధక శాఖ అధికారులకు పట్టుబడ్డారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన అధికారులు, నిందితులపై చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మరింత విచారణ కొనసాగుతోంది.




# తెలంగాణలో మాజీ ప్రధాని పీ.వీ నరసింహారావు పేరిట జిల్లా?



- ఆ ప్రాంతంలో జిల్లా ఏర్పాటుకు పెరుగుతున్న డిమాండ్స్?
- నూతన జిల్లాల ఏర్పాటుపై మంత్రి ప్రకటనతో పెరుగుతున్న వత్తిడి?
- కరీంనగర్ జిల్లాలోహుజూరాబాద్ కేంద్రంగా జిల్లాఏర్పాటుకు విన్నపం
- ఈ గడ్డ బిడ్డ దివంగత ప్రధాని పీవీ నరసింహారావుపేరుపెట్టాలని డిమాండ్

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ జిల్లాల పునర్వ్యవస్థీకరణ పై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేసిన వ్యాఖ్యలతో కొత్త జిల్లాల డిమాండ్లు ఊపందుకున్నాయి. గతంలో జరిగిన విభజన అశాస్త్రీయమని మంత్రి అనడంతో ఆ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని, భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా మార్పులు చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.తెలంగాణలో కొత్త జిల్లా ఏర్పాటుకు డిమాండ్స్ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజనఅశాస్త్రీయంగా జరిగిందని పునర్వ్యవస్థీకరణ చేస్తామని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రకటన ఇప్పుడు కొత్త చర్చకు దారితీసింది. ముఖ్యంగా కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ ప్రాంత ప్రజలు తమ ప్రాంతాన్ని జిల్లాగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమ బాట పట్టారు. రాష్ట్రంలోని మండలాల నుంచి జిల్లాల వరకు విభజన ప్రక్రియ ప్రజల సౌలభ్యం కంటే రాజకీయ ప్రయోజనాల కోసమే జరిగిందని మంత్రి విమర్శించారు. ఒకే నియోజకవర్గంలోని మండలాలు వేర్వేరు జిల్లాల పరిధిలోకి వెళ్లడం వల్ల పరిపాలన పరంగా ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. దీనిపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక తెప్పించి.. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే మార్పులు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలోనే ఏ ప్రాతిపదికన జిల్లాలను మారుస్తారో? అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. మంత్రి వ్యాఖ్యల నేపథ్యంలో.. హుజూరాబాద్ పట్టణాన్ని కేంద్రంగా చేసుకుని కొత్త జిల్లాను ఏర్పాటు చేయాలని స్థానిక నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మాజీ ప్రధాని, దివంగత నేత పీవీ నరసింహారావు ఈ గడ్డ




బిడ్డ కావడంతో ఆయన గౌరవార్థం ఈ జిల్లాకు పీవీ నరసింహారావు జిల్లా.అని పేరు పెట్టాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానం నుంచి అంబేద్కర్ కూడలి వరకు సాగిన ఈ ర్యాలీలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు. సైదాపూర్ క్రాసింగ్ వద్ద ఉన్న పీవీ విగ్రహానికి పూలమాలలు వేసి తమ నిరసననువిన్నవించారు. హుజూరాబాద్ నియోజకవర్గం చుట్టుపక్కల ఉన్న మండలాలకు ఇది కీలకమైన వాణిజ్య కేంద్రంగా ఉంది. జిల్లా కేంద్రమైన కరీంనగర్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే అన్ని ప్రభుత్వ సేవలు అందేలా జిల్లా హోదా కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. తెలంగాణలో ప్రస్తుతం 33 జిల్లాలు ఉన్నాయి. ప్రజల డిమాండ్ మేరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేయాలంటే ప్రభుత్వం భౌగోళిక సరిహద్దులు, జనాభా ప్రాతిపదికన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. హుజూరాబాద్ వంటి ప్రాంతాల్లో జిల్లా కార్యాలయాల ఏర్పాటుకు అవసరమైన భూమి, భవనాల సౌకర్యాలను ప్రభుత్వం సమీక్షించాల్సి ఉంటుంది. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయం వంటి మౌలిక సదుపాయాల కోసం భారీగా నిధులు అవసరమవుతాయి. మంత్రి పొంగులేటి చెప్పినట్లుగా కేబినెట్‌లో చర్చించి అన్ని పార్టీల అభిప్రాయాలను తీసుకున్న తర్వాతే తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం హుజూరాబాద్ ప్రజలు చేస్తున్న డిమాండ్ ప్రభుత్వం దృష్టికి వెళ్ళింది. రాబోయే పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో ఈ విజ్ఞప్తిని ప్రభుత్వం ఏ విధంగా పరిగణనలోకి తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# మేడారం జాతరకు కేసీఆర్‌కు ప్రభుత్వ ఆహ్వానం

- స్వయంగా వెళ్లిన మంత్రులు సీతక్క, కొండా సురేఖ.
- ఆయన మా ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు మంత్రి సీతక్క
- జాతరకు తప్పకుండా వస్తానని ఆయన హామీ ఇచ్చారు

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



మేడారం జాతరను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వం, సంప్రదాయం ప్రకారం ప్రతిపక్ష నేతలను ఆహ్వానిస్తోంది. ఇందులో భాగంగా మంత్రులు సీతక్క, కొండా సురేఖలు కేసీఆర్ ఇంటికి వెళ్లారుఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబ సభ్యులు మంత్రులకు ఆత్మీయ స్వాగతం పలికారు. సంప్రదాయబద్ధంగా పసుపు–కుంకుమ, నూతన వస్త్రాలు, తాంబూలాలతో మంత్రులను గౌరవంగా సత్కరించారు.ఆహ్వాన అనంతరం మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ కీలక విషయాలు పంచుకున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ముఖ్య నేతలను జాతరకు ఆహ్వానిస్తున్నామని ఆమె తెలిపారు. "మేము స్వయంగా వచ్చి కేసీఆర్ గారిని ఆహ్వానించాం. ఆయన మా ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించారు. మేడారం జాతరకు తప్పకుండా వస్తానని ఆయన హామీ ఇచ్చారుఅని సీతక్క పేర్కొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని, జాతర విజయవంతానికి అందరి సహకారం కోరుతున్నామని మంత్రులు తెలిపారు.

# పెరుగుతున్న ఉపాధి, తగ్గని వేతన అసమానత









- తెలంగాణ మహిళా కార్మికుల వాస్తవ స్వరం
-అసమాన పని, అసమాన వేతనం మహిళా కార్మికుల నిశ్శబ్ద పోరాటం.
- పురుషులుచేసేపనినే మేంచేస్తాం ఐనా వారికి 14,000 మాకు9,500 మాత్రమే
- నాచారం చిలకానగర్‌కు చెందిన గార్మెంట్ కార్మికురాలు సవితా దేవి

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

తెలంగాణలో మహిళల ఉపాధి పాల్గొనింపు గణాంకాల పరంగా వేగంగా పెరుగుతున్నప్పటికీ, వేతనాల విషయంలో మాత్రం అసమానతలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అసంఘటిత రంగంలో మహిళలు సమానమైన పని చేసినా పురుషుల కంటే గణనీయంగా తక్కువ వేతనం పొందుతున్నారు.పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ ఎఫ్ ఎస్) 202324 ప్రకారం పట్టణ ప్రాంతాల్లో మహిళల కార్మిక పాల్గొనింపు రేటు 5051 శాతానికి చేరగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 2526 శాతంగాఉంది.మహిళలపని పాల్గొనింపు రేటు 2017లో 22 శాతం ఉండగా,2024 నాటికి 40.3 శాతానికి పెరిగింది.ఐతే హైదరాబాద్‌లో మహిళలు సగటున పురుషులకంటే 3040 శాతం తక్కువ వేతనం పొందుతున్నట్లు వివిధ అధ్యయనాలు సూచిస్తున్నాయి రిటైల్, తయారీ, ఐటీ రంగాల్లో ఈ వ్యత్యాసం 10 నుంచి 17 శాతం మధ్య కొనసాగుతోంది. అసంఘటిత రంగంలో మాత్రం పరిస్థితి మరింత తీవ్రంగా ఉంది, మహిళలు నెలకు కేవలం రూ5,000 వరకు మాత్రమే సంపాదిస్తున్నారు.నాచారం చిలకనగర్‌కు చెందిన గార్మెంట్ కార్మికురాలు సవితా దేవి మాట్లాడుతూ, పురుషులు చేసే పనినే మేం చేస్తాం.ఐనా వారికి రూ14,000 ఇస్తారు,మాకు రూ 9,500 మాత్రమే అని ఆవేదన వ్యక్తం చేశారు.కనీస వేతనాల అమలు, వేతన వ్యత్యాసాలపై కార్మిక శాఖ స్పందించక పోవడం పర్యవేక్షణ లోపాలను స్పష్టంగాచూపుతోంది.మహిళల ఉపాధి వృద్ధి గణాంకాలకే పరిమితం కాకుండా, సమాన వేతనంతో కూడిన నిజమైన సాధికారతగా మారాల్సిన అవసరం ఉందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# రంగారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం.నలుగురు విద్యార్థులుమృతి

- కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో నలుగురు అక్కడికక్కడే స్పాట్ డెత్
- మొదట కారు డివైడర్‌ను ఢీకొట్టి ఆ తర్వాత చెట్టుకు ఢీ!
- స్పోర్ట్స్ కారులోవేగంగా ప్రయాణం పోలీసులవిచారణలోతెల్సిన విషయం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



రంగారెడ్డి జిల్లా మోకిల పోలీసు స్టేషన్ పరిధిలోని మీర్జాగూడ గేట్ వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.రంగారెడ్డి జిల్లా మోకిల పోలీసు స్టేషన్ పరిధిలోని మీర్జాగూడ గేట్ వద్ద గురువారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అతివేగంతో వెళ్తున్న ఓ కారు చెట్టును ఢీకొట్టింది. దీంతోకారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో నలుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.మృతుల్లో ముగ్గురు ఐసీఎఫ్ఏఐ యూనివర్సిటీ విద్యార్థులు కాగా, ఒకరు ఎంజీఐటీ విద్యార్థి. మృతులను సూర్యతేజ(బీబీఏ సెకండియర్), సుమిత్(బీబీఏ థర్డ్ ఇయర్), శ్రీ నిఖిల్(బీబీఏ థర్డ్ ఇయర్), రోహిత్(ఎంజీఐటీ విద్యార్థి) గా గుర్తించారు. గాయపడ్డ విద్యార్థిని నక్షత్ర(బీబీఏ థర్డ్ ఇయర్)గా గుర్తించారు.అయితే వీరంతా స్పోర్ట్స్ కారులో అతివేగంగా ప్రయాణిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. మొదట కారు డివైడర్‌ను ఢీకొట్టి ఆ తర్వాత చెట్టుకు ఢీకొట్టినట్లు పేర్కొన్నారు. కారు నుజ్జునుజ్జు కాగా మృతదేహాలు వాహనంలోనే ఇరుక్కుపోయాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆర్టీసీబస్సులో వెళ్లి మరీ ఆ సినిమాచూసినసీఎంరేవంత్ రెడ్డీ

- సామాజిక మార్పుకు సినిమాలు కూడా ఒక శక్తివంతమైన మాధ్యమం
- పూలే దంపతుల సేవలను స్మరిస్తూమూవీ చూశాక ఆసక్తికర కామెంట్స్
- పూలే దంపతుల ఆలోచనలు నేటితరానికి ఎంతో అవసరం

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మరోసారి సింప్లిసిటీకి ప్రతీకగా నిలిచారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన, తన క్యాబినెట్ సహచరులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన పూలే సినిమాను వీక్షించేందుకు సీఎం బస్సులో బయలుదేరడం అందరి దృష్టిని ఆకర్షించింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి సింప్లిసిటీకి ప్రతీకగా నిలిచారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం ఆయన, తన క్యాబినెట్ సహచరులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జీవితాన్ని ఆధారంగా తీసుకుని రూపొందించిన పూలే సినిమాను వీక్షించేందుకు సీఎం బస్సులో బయలుదేరడం అందరి దృష్టిని ఆకర్షించింది.శాసనసభ ప్రాంగణం నుంచి ప్రసాద్ ల్యాబ్స్ వరకు జరిగిన ఈ ప్రయాణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.సాధారణంగా వీవీఐపీ కాన్వాయ్‌లకు అలవాటుపడిన వీరు రెగ్యులర్‌కి భిన్నంగా సామాన్యుల మాదిరిగా బస్సులో ప్రయాణించడం ఆసక్తికరంగా మారింది. ప్రయాణంలో సీఎం సహా ప్రజాప్రతినిధులంతా ఒకే ఆర్టీసీబస్సులోఉన్నారు.సీఎం సహచరులతో సరదాగా ముచ్చటిస్తూ, సాదాసీదా వాతావరణంలో ప్రయాణం కొనసాగించారు. అయితే భద్రతా దృష్ట్యా మార్గమధ్యలో పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. సామాజిక విప్లవకారుడు జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రీబాయి పూలే జీవితాలను కళ్లకు కట్టినట్లు చూపించిన పూలే' చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు అనంత్ మహదేవన్ తెరకెక్కించారు. పూలే పాత్రలో ప్రతీక్ గాంధీ, సావిత్రీబాయి పాత్రలో పత్రలేఖ పాల్ నటించి ప్రేక్షకులను మెప్పించారు. మహిళా విద్య, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే దంపతులు చేసిన పోరాటాన్ని ఈ సినిమా భావోద్వేగంగా ఆవిష్కరించింది. హిందీ భాషలో రూపొందిన ఈ చిత్రం 2025 ఏప్రిల్ 25న విడుదలై విమర్శకుల ప్రశంసలు అందుకుంది.జీ స్టూడియోస్, డ్యాన్సింగ్ శివ ఫిల్మ్స్, కింగ్స్ మెన్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మితమైన ఈ చిత్రాన్ని సామాజిక అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా వీక్షించారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. సినిమా పూర్తైన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహామంత్రులు పూలే దంపతుల సేవలను స్మరిస్తూ, వారి ఆలోచనలు నేటి తరానికి ఎంత అవసరమో వ్యాఖ్యానించారు. సామాజిక మార్పుకు సినిమాలు కూడా ఒక శక్తివంతమైన మాధ్యమమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# ఆకస్మిక మరణం చెందిన రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘం అధ్యక్షుడి కుటుంబసభ్యులను పరామర్శించిన కూన శ్రీశైలం గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం లోని 281 డివిజన్ రంగారెడ్డి నగర్ లోని రంగారెడ్డి నగర్ శెట్టిబలి సంఘం అధ్యక్షుడు ఈ మధ్యన ఆకస్మిక మరణం చెందగా వారి కుటుంబ సభ్యులను ( కృష్ణ, నరసింహ) పరామర్శించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎక్స్ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ . ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ సూర్యనారాయణ చిత్రపటానికి పూలమానువేసి వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రంగారెడ్డి నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేవేందర్ మోకాలి ఆపరేషన్ చేయించుకున్న సందర్భంగా వారిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోటే శ్రీనివాస్ యాదవ్, శెట్టిబలిజ సంఘం నాయకులు భాస్కర రావు, దుర్గాప్రసాద్, నరసింహమూర్తి, చలపతిరావు, రాంబాబు, రామకృష్ణ, మరియు రంగారెడ్డి నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బాలరాజ్, రమేష్ మంజూల్కర్, బండారు నారాయణ, షాకీర్, తోకల శ్రీనివాస్, జ్ఞానేశ్వర్ రెడ్డి, రాకేష్, రామగిరి, మరియు బస్తీ నాయకులు, శెట్టిపల్లి సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను కలిసిన సాయిబాబా

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

గురువారం రోజున తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు మరియు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారకరామారావు ని నంది నగర్ లోని ఆయన నివాసంలో బోయిన్ పల్లి కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ , గచ్చిబౌలి డివిజన్ ముఖ్య నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా శేరిలింగంపల్లి నియోజక వర్గంలో పార్టీ లోకి వెల్లువల ప్రజలు స్వచ్ఛందంగా చేరుతున్నరని ఈ సందర్భంగా కేటీఆర్ కు తెలిపారు. శేరిలింగంపల్లి లో బి ఆర్ ఎస్ పార్టీ పునర్వైభవం శ్రేణులు విశేషంగా కృషి చేస్తున్నామని సాయిబాబా వెల్లడించారు.



# అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్) కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ శంభీపూర్ మరియు మల్లంపేట్ లో శబరికి బయలుదేరుతున్న అయ్యప్ప స్వాముల బృందం వారి ఇరుముడి కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి దీక్షలు చేసి శబరికి వెళ్లి ఇరుముడి సమర్పిస్తున్న సందర్భంగా శబరికి క్షేమంగా వెళ్లి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 10 న శ్రీ ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ సంక్రాంతి ముగ్గుల పోటీలు

- ముగ్గు పెట్టు పట్టు చీర పట్టు మగువల ముచ్చటైన ముగ్గులకు వేదికగా
- నిలువనున్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్ మైదానం- సాంస్కృతిక వేడుకలో పాల్గొనాలని పిలుపునిచ్చిన ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి
(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:



సంక్రాతి అంటేనే సంతోషం... సంక్రాతి సందర్భంగా ముగ్గులు వెయ్యడం మగువలకు ఆనందం... అలాంటిటిది ముగ్గుల పోటీలో పాల్గొని బహుమతి అందుకోవడం అంటే... ప్రతీ మహిళకు ఆత్మగౌరవ ప్రతీకగా నిలుస్తుందని శ్రీ ఎస్పీఆర్ ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు.శ్రీ ఎస్పీఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామని ట్రస్ట్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి తెలిపారు.జనవరి 10 న ఉదయం గాజులరామారం చిత్తారమ్మ దేవి నగర్ లో ఉన్న శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో పోటీ జరుగుతుంది.ముగ్గుల పోటీలో ఉత్తమమైన ముగ్గులకు మెదటి, రెండు, మూడవ బహుమతులు ఉన్నాయని... పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వబడును అని సొంటిరెడ్డి పున్నారెడ్డి అన్నారు. ముగ్గుల పోటీలో పాల్గొనేవారు తప్పనిసరిగా సంప్రదాయ వస్త్రాలంకరణలో రావాలని, ముగ్గులు వేసేందుకు అవసరమైన సామాగ్రిని ఎవరికి వారే వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు.

## అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆరోగ్యకరమైన నేర రహిత సమాజం కోసం మద్యపానాన్ని నిషేధించాలి మత్తు పదార్థాలను నిర్మూలించాలియువత మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడాలిఅనే నినాదంతో మియాపూర్ 108 డివిజన్ పరిధిలో వాడవాడన 8వ తేదీ నుండి 13 జనవరి వరకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా గురువారంరోజు ముజాఫర్ అహ్మద్ నగర్ లో ఘనంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ముగ్గుల పోటీలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ బృందం మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి విజేతలను నిర్ణయించారు. విజేతలకు స్థానిక మియాపూర్ సెక్టర్ ఎస్సై సవిత, శిరీష రెడ్డి చేతుల మీదుగా మెమంటోస్ అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు తాండ్ర కళావతి,అంగడి పుష్ప, వల్లేపు అనిత, శివాని, సుల్తానా బేగం, రజియాబేగం, స్థానిక మహిళలు మహిళలు హాజరై విజయవంతం చేశారు.



## కొండ విజయ్, సంతోష్ రెడ్డిల చే స్పందన సేవా సంస్థ వారికి ఐడి కార్డుల పంపిణీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హోప్ ఫౌండేశన్ ఫౌండర్ చైర్మన్ కొండ విజయ్ స్పందన సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి ల చేతుల మీదుగా స్పందన సేవా సంస్థ అధ్యక్షులు కొమ్ముల శ్యామ్ ఆధ్వర్యంలో నూతనంగా జాయిన్ అయినా వారందరికీ ఐడి కార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కొండ విజయ్ మాట్లాడుతూ స్పందన సేవా సంస్థ కార్యక్రమాలు బాగున్నాయని మరింత సేవ చేయడానికి, ఆహార పంపిణీ కొరకు కిరాయి వాహనాలపై ఆధారపడే సంస్థ కొరకు త్వరలోనే ఓమ్ని లాంటి బండి కొని పెడతానని హామీ ఇవ్వడం జరిగింది. వారికి ఈ సందర్భంగా సంస్థ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు సంస్థ సభ్యులు తెలియజేశారుఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ. షేక్ సలీం,ట్రెజరర్. అలిగే వినోద్, బేగారి ఆనంద్,రాంబాబు, రవి, అశోక్, లాలూ ప్రసాద్, మల్లేష్ యాదవ్, షేక్ హాజీ, పెంద్యాల ప్రశాంత్ తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## మైసమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామ ప్రజలకు మంచి జరగాలి

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ముట్పూర్ గ్రామంలో ఘనంగా మైసమ్మ పండుగ
- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- పాల్గొన్న కొందుర్గు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్07/01/2026

మైసమ్మ తల్లి అనుగ్రహంతో గ్రామ ప్రజలకు అందరికీ మంచి జరగాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండలం లోని ముట్ పూర్ గ్రామంలో జరుగుతున్న మైసమ్మ తల్లి పండుగకి స్థానిక మండల నాయకులతో కలిసి హాజరై అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొందుర్గు బీఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మాజీ జడ్పిటిసి రామక్రిష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి,ముట్ పూర్ మాజీ సర్పంచ్ నర్సింహా రెడ్డి,కాంటెస్టెడ్ సర్పంచ్ యాదయ్య,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,రేగాడి చిల్కమరి సర్పంచ్ శ్వేత శివారెడ్డి,టేకులపల్లి సర్పంచ్ శ్రీశైలం,ఉత్తరాస్ పల్లి సర్పంచ్ నందు, మాజీ సర్పంచ్ గోపాల్ నాయక్, నర్సిములు,నాయకులు దర్గా రామచేంద్రయ్య, గోపాల్,అనంత రాములు, హరీశ్వర్ రెడ్డి, కుమార్,వేణు, ముట్ పూర్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు

నిలగిరి వార్త

శ్రీ శ్రీ జ్ఞాన్ మందిర్ స్కూల్, సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు విలువల ఆధారిత విద్యను అందించే బాధ్యతను స్వీకరించిన భాను మా స్ఫూర్తితో నడుస్తోంది. ఆమె ఆదర్శాలను కొనసాగిస్తూ, పాఠశాల విద్యార్థులు మరియు సిబ్బంది పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ ఆదర్శవంతంగా నిలుస్తున్నారు.భాను మా జన్మదిన సందర్భంగా, ఈ సమగ్ర విద్యను సమాజానికి కూడా విస్తరించే ఉద్దేశంతో పాఠశాల పరిసరాల్లో మరియు చుట్టు పక్కల ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు డ్రాయింగ్‌లతో కూడిన అవగాహన ప్లకార్డులు ఏర్పాటు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, చెట్లు నాటడం, పరిశుభ్రత పాటించడం వంటి సందేశాలను ఆకర్షణీయంగా చిత్రీకరించారు. అలాగే, చెల్లాచెదురుగా ఉన్న ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలను సేకరించి పరిసరాలను శుభ్రం చేశారు.పాఠశాల ద్వారా సమాజ సేవా కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నారు. స్థానిక సమాజంతో కలిసి పండుగలు జరుపుకోవడం, చెట్లు నాటడం, గోశాల నిర్వహణ, పరిసరాల శుభ్రత వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. అలాగే, మహిళలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించే సెషన్లు, ముఖ్యంగా బాలికలకు 'పవిత్ర' కార్యక్రమం ద్వారా ఋతుక్రమ శుభ్రత (మెన్స్ట్రువల్ హైజీన్)పై విద్యార్థినులకు చైతన్యం కల్పిస్తున్నారు.ఈ కార్యక్రమాలన్నీ భాను మా గారి సేవా ఆదర్శాలను అనుసరిస్తూ, విలువల ఆధారిత విద్యను సమాజంలోని అన్ని వర్గాలకు అందించే ప్రయత్నంలో భాగమే. ఈ శుభ్రతా కార్యక్రమం స్థానిక ప్రజల నుంచి హృదయపూర్వక ప్రశంసలు అందుకుంది. పర్యావరణ రక్షణ, సమాజ సేవ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ముఖ్యంగా యువత ఈ దిశగా ముందడుగు వేయాలని పాఠశాల యాజమాన్యం పిలుపునిచ్చింది.



# ఖమ్మం బహిరంగ సభను జయప్రదం చేయండి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ పిలుపు







నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ నెల 18 నాడు ఖమ్మంలో ఐదు లక్షల మంది సిపిఐ కార్యకర్తలతో భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నామని దానికి కుత్బుల్లాపూర్ మండలం నుంచి వందలాదిగా కార్యకర్తలు తరలిరావాలని నేడు జగద్గిరిగుట్ట చౌరస్తా వద్ద సిపిఐ కుత్బుల్లాపూర్ మండల్ ఆధ్వర్యంలో గోడపత్రికను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి ఉమామహేష్ విచ్చేసి మాట్లాడుతూ దేశంలో సంపూర్ణ స్వరాజ్యాన్ని కోరుతూ తీర్మానం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని 1925 డిసెంబర్ 26 నాడు కాన్పూర్ లో ఆవిర్భవించి ఎన్నో కుట్ర కేసులను బ్రిటిష్ ప్రభుత్వం వేసినప్పటికీ భయపడకుండా స్వతంత్ర ఉద్యమ పోరాటంలో పాల్గొని విద్యార్థులను, యువకులను, కార్మికులను, రైతులను సమీకరించి చైతన్యపరిచి ప్రజానాట్య మండలి కలలతో స్వాతంత్రోద్యమ ఆకాంక్షలను ప్రజల్లోకి చొప్పించి అనేక ఉద్యమాలు నిర్వహించిన కారణంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని అన్నారు. బ్రిటిష్ వారు పారిపోవడానికి అతి ప్రధానమైనటువంటి బాంబే కార్మికుల సమ్మె, నావికాదళ సిబ్బంది తిరుగుబాటు కు నాయకత్వం వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ నేనని అప్పటి నుండి ఇప్పటి వరకు ఈ దేశంలో రైతుల సమస్యలను తీర్చుడానికి దున్నేవానికె భూమి అనే నినాదం, ఇండ్లు లేని వాళ్లకు ఇండ్ల మరియు ఇండ్ల పట్టాలుఇవ్వాలని నినాదం, కార్మికుల కోసం కార్మిక సంఘాలను ఏర్పాటు చేసి ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదం, ప్రజలందరికి నాణ్యమైన ఉచిత విద్యా, వైద్యం కావాలని అందరికీ ఉపాధి ఇవ్వాలని నినాదంతో పోరాటాలను నిర్వహిస్తున్నటువంటి ఏకైక పార్టీ సిపిఐ అనిఅన్నారు., నేడు డబ్బు మద్యం ప్రభావంతో రాజకీయాలు కలుషితమైనటువంటి నేపథ్యంలో డబ్బుమద్యంలేని నిజమైన ఎన్నికల కోసం నిలబడుతూ నేటికీ ప్రజల నాలుకలో మునిగి ప్రజా సమస్యల కోసం ఎర్రజెండాలే ప్రత్యామ్నాయ అనే విధంగా ఉన్నదని దానిని మరింతగా విస్తృతపరచడానికి ఖమ్మంలో జరిగే బహిరంగ సభ ఉపయోగ పడుతుందని కావున కమ్యూనిస్టు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతి పరులు ప్రతి ఒక్కరు ఖమ్మం లో జరిగే బహిరంగ సభలో పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కే స్వామి సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు ఏఐటియుసి జిల్లా కార్యదర్శి వి శ్రీనివాస్ ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు సీనియర్ నాయకులు సీవెంకటేష్, దుర్గయ్య శాఖ కార్యదర్శిలు సహదేవ రెడ్డి, వెంకటేష్ సిపిఐ నాయకులు ఇమామ్, సామిల్ నరసయ్య, నర్సింలు, జానకి రాములు, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోళ్ల సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు "కెసిఆర్"

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి

(టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:

జిహెచ్ఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి బాచుపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇలా సముదాయాలలో నిర్వహించిన "బాచుపల్లి 2 బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్" ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... కుల, మత, వర్గ, వర్ణాలకు అతీతంగా ప్రతి ఒక్క నిరుపేద కుటుంబ సొంతింటి కలను నెరవేర్చిన మహాత్ముడు, పెద్దలు కేసీఆర్ అని అన్నారు. ప్రైవేట్ డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని సదుపాయాలతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందజేసి దేశంలోనే మరెక్కడా లేనివిధంగా విశాలవంతమైన డబుల్ బెడ్ రూమ్ సముదాయాలను ఇచ్చిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారికే దక్కుతుందన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నెలకొని ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని, రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తామన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయంలోని వారంతా ఐకమత్యంగా ఉండి ఆదర్శవంతమైన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయంగా బాచుపల్లిని అభివృద్ధి పరచాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేయడంతో పాటు అక్కడే నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులను ప్రధాన చేశారు. బాచుపల్లి 2



బిహెచ్కె ఫ్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అండ్ మెయింటెనెన్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ నూతన కమిటీ....బిలి చైర్ పర్సన్ - మహమ్మద్ ఫర్జానా సలీం, ఉపాధ్యక్షులు - దమయంతి బిపిన్, ప్రధాన కార్యదర్శి ఎం . కేజియా రాజు, కోశాధికారి షేక్ అజ్మీరి అహ్మద్...ఈ కార్యక్రమంలో నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట సర్కిల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు బాలాజీ నాయక్, పెద్దిరెడ్డి సుజాత, రాఘవేంద్రరావు, రవి కిరణ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, బిఆర్ఎస్ నాయకులు సాంబశివరెడ్డి, బైండ్ల నగేష్, ప్రదీప్, మల్లేష్, బిక్షపతి, ముత్యాలు, జస్వంత్, యాదగిరి, బొబ్బ శ్రీనివాస్, జలగం చంద్రయ్య,విద్య సాగర్, ఎండీ.సలీం, మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, మహిళా నాయకురాలు నర్మదా, స్వర్ణకుమారి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి పండుగ కు ఊరేళ్తున్నారా - ఈ జాగ్రత్త లు పాటించండి

- జీడిమెట్ల సి ఐ గడ్డం మల్లేష్
- జీడిమెట్ల పోలీసుల పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేసి ఆటో ద్వారా ప్రచారం...

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:



సంక్రాంతి పండుగ సందర్భంగా ఊరు వెళ్లే ప్రజలు తమ ఇళ్లను తాళాలు వేసి వెళ్లే సందర్భాలు ఎక్కువగా ఉంటాయి. ఈ అవకాశాన్ని ఆసరాగా చేసుకుని దొంగలు చోరీలకు పాల్పడే ప్రమాదం ఉండటంతో, దొంగతనాలను నివారించేందుకు ఎస్ హెచ్ వో జీడిమెట్ల పోలీసు స్టేషన్,ఎస్ హెచ్ వో గడ్డం మల్లేష్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.ఈ క్రమంలో పబ్లిక్ అడ్రస్ సిస్టం ఏర్పాటు చేసి ఆటో ద్వారా ప్రతి కాలనీకి తిరుగుతూ ప్రజలను చైతన్యం చేస్తున్నారు. ప్రజలు ఊరికి వెళ్లే ముందు తమ ఇళ్ల తాళాలు సరిగా వేసుకోవాలని, విలువైన వస్తువులు భద్రంగా ఉంచాలని, అవసరమైతే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పిస్తున్నారు.జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిదిలో రాత్రివేళల్లో పహారా పెంచి, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెట్టామని తెలిపారు. ప్రజలు ఏవైనా అనుమానాస్పద కదలికలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా జీడిమెట్ల పోలీస్ సిబ్బంది ముందస్తు చర్యలతో దొంగతనాలను అరికట్టేందుకు కృషి చేస్తున్నారు.

# వాసవి క్లబ్, వాసవి ఎన్నారై క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

## - ముఖ్య అతిథిగా పాల్గొన్న వాసవి క్లబ్ గవర్నర్ వీరవెల్లి సతీష్

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

వాసవి క్లబ్ సూర్యాపేట, వాసవి ఎన్నారై క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహించడం హర్షణీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 104 ఎ గవర్నర్ వీరవెల్లి సతీష్ అన్నారు. గురువారం నాడు స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద వాసవి క్లబ్, వాసవి ఎన్నారై క్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు, వంటల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో గెలుపొందిన విజేతలకు కన్సలేషన్ ప్రైజ్ లు, వంటల పోటీలలో గెలుపొందిన విజేతలకు గండూరి షాపింగ్ మాల్ తరపున గండూరి పావని ప్రకాకర్ దంపతులు చీరలను బహుమతులుగా అందజేశారు. ముగ్గుల పోటీల విజేతలకు మణిముఖర జువెల్లర్స్ వారు బహుమతులు అందజేశారు. పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రియ గోల్డ్ కంపెనీ వారు నూనె ప్యాకెట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వీరవెల్లి సతీష్ మాట్లాడుతూ వాసవి క్లబ్ లు సమాజసేవలో ముందు ఉంటాయని, మన సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తాయని అన్నారు. ముగ్గుల పోటీలు, వంటల పోటీలలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న మహిళలకు అభినందనలు తెలియజేశారు. పోటిలలో సంక్రాంతి పండుగ, తెలంగాణ గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే ముగ్గులను రంగులతో వేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్




ఆర్ సి చల్లా లక్ష్మయ్య, అద్యక్ష కార్యద ర్శులు, ఓరుగంటి సంతోష్, మాశెట్టి నరేష్, కోశాధికారి మైనంపల్లి సతీష్, ఎన్నారై క్లబ్ అద్యక్ష కార్యదర్శులు దాచేపల్లి సత్యనారాయణ, ఇమ్మడి శ్రీనివాస్, కోశాధికారి చల్లా శ్రీనివాస్ లు పాల్గొన్నారు. వారితో పాటు ఐపిఇ లు సింగిరికొండ రవీందర్, తోట శ్యామ్ ప్రసాద్, గుండా శ్రీదేవి, ఐపి సి లు కలకోట లక్ష్మయ్య, రాచకొండ శ్రీనివాస్, మిర్యాల వెంకటేశ్వర్లు, మిట్టపల్లి రమేష్, మంచాల శ్రీనివాస్ గుప్త, వెంపటి శబరినాథ్, బిక్కుమళ్ల కృష్ణ, తల్లాడ సోమయ్య, తెడ్ల శ్రీనివాస్, క్యాబినెట్ సెక్రటరీ నూనె కిషోర్ కుమార్, ట్రెజరర్ ఉప్పల వెంకటరమణ, గుండా శ్రీధర్, చల్లా సత్యనారాయణ, యామా సంతోష్, జూలకంటి నాగరాజు, బజ్జూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ దేవరకొండ ఎల్ఐసి ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులు అందజేత

## - దేవరకొండ ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో సాధన సృజనాత్మకత ఉత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్ల మాద నారాయణరెడ్డి దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ లయన్ ఎస్ రాము చౌహన్ అన్నారు గురువారం దేవరకొండ పట్టణంలోని ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ లో సాధన సృజనాత్మకత ఉత్సవాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో విజేతలైన వారికి లైన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఎల్ఐసి సికింద్రాబాద్ డివిజన్ నుండి విజేతలకు బహుమతులను అందించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అధ్యక్షత వహించగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు లయన్స్ క్లబ్ సెక్రటరీ నల్ లకుమారపు మల్లయ్య అధ్యాపకులు 23 ఇంటర్ జూనియర్ కళాశాల వివిధ కళాశాల నుంచి వచ్చిన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ కొక్కిరేణి గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా బహుదూర్ది రామారావు 22వ వర్ధంతి వేడుకలు

## - బహుదొడ్డి రామారావు ఆశయ సాధన కోసం కృషి చేద్దాం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 8మునగాల:**

తెలంగాణసాయుధ రైతాంగ పోరాట యోధుడు కొక్కిరేణి మాజీ సర్పంచ్ కామ్రేడ్ బహుదొడ్డి రామారావు ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు గురువారం కొక్కిరేణి గ్రామంలో 22వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు, ఈసందర్భంగా ఆయన స్థూపం దగ్గర చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు, ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాములు మాట్లాడుతూ, తెలంగాణ సాయిధరైతంగా పోరాటంలో తదనంతరం జరిగిన అనేక ఉద్యమాలో రామారావు గారు పాత్ర మరువలేనిదని అన్నారు ఈ ప్రాంత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ ఉద్యమ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు విద్యార్థి దశ నుండి విప్లవ రాజకీయాల్లోకి ఆకర్షితుడై విజయవాడలో తను చదువుని మధ్యలో వదిలేసి మునగాల పరగణ ప్రాంత రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు ఆయన గొప్ప దాన గుణం అని ప్రతి పేద కుటుంబానికి కొక్కిరేణి గ్రామంలో సహాయం చేసిన గొప్పనాయకుడని మేదరమెట్ల సీతారామయ్య, కు చేదోడు వాదోడుగా ఉంటూ కార్యకర్తలను కాపాడడంలో రామారావు, గారి పాత్ర అద్వితమైనది అన్నారు కొక్కిరేణిలో రామారావు ఇల్లు ఒక విప్లవ కేంద్రంగా భోజనశాలగా మార్చేసి కార్యకర్తలకు రక్షణ కల్పించడంలో మార్క్షిస్టు పార్టీ ఉద్యమానికి మంచి కృషి చేశారని వారుచెప్పారు,ఈలాంటి మహానుభావులు



ఆశయసాధన కోసం ప్రతి యువకుడు ముందుకు రావాలని కోరారు, ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సిపిఎం జిల్లా కమిటీసభ్యులు ఎం ముత్యాలు, గ్రామసర్పంచ్ దాసరి శీను (దీ. చీ ) సిపిఎం గ్రామశాఖకార్యదర్శి నందిగామ సైదులు, మండలకమిటీ సభ్యులు రేఖ లింగయ్య, గ్రామ మాజీసర్పంచ్ రావుల పెంట వెంకన్న,మాజీ ఉపసర్పంచ్ రావుల పెంటబ్రహ్మం,ములకలపల్లి సైదులు, వార్డుమెంబర్లు ములకలపల్లి ఝాన్సీ,లక్ష్మి, ముంతా సైదులు, డివైఎఫ్ఐ నాయకులు మామిడి గురుమూర్తి, ములకలపల్లి నాగరాజు,మామిడి కురుమూర్తి, రావుల పెంట అంజయ్య,రావులపెంట సైదులు, తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస మహోత్సవాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ధనుర్మాస మహోత్సవంలో భాగంగా దేవరకొండ పట్టణంలోని గరుడాద్రి నగర్ లో గల గరుడాద్రి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మాస మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని ఆలయ కమిటీ అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారి తెలిపారు. గురువారం స్వామివారికి విగ్రహమూర్తులకు అభిషేకాలు నిర్వహించి అనంతరం భక్తులు అధిక సంఖ్యలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈనెల 11న కూడారై మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఈనెల 14న శ్రీ గోదా రంగనాధుల తిరు కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా నిర్వహిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నియోజకవర్గ భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అధ్యక్షులు అలంపల్లి నరసింహ, ప్రధాన కార్యదర్శి దొడ్డి అశోక్, కోశాధికారి శిరం దాసు కృష్ణయ్య, అనుబోలు శ్రీనివాసరెడ్డి, చీదెళ్ల వెంకటేశ్వర్లు, మహిళా భక్తులు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి - ఎం.వి.ఐ. రాజ్ మహమ్మద్

## - న్యూ ప్రజ్ఞ పాఠశాలనందుజాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కోదాడ మోటర్ వెహికల్ అధికారి రాజ్ మహమ్మద్

**మునగాల, ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 08మునగాల:**

రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని కోదాడ ఎంవిఐ రాజ మహమ్మద్, మునగాల సి.ఐ. రామకృష్ణారెడ్డి అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక న్యూ ప్రజ్ఞా హై స్కూల్ నందు జాతీయ రోడ్డు భద్రత మాసత్సవాల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమా నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్ర మానికి హాజరైన వారు మాట్లాడుతూ, ప్రతినిత్యం రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు మరియు వాహనదారులు ప్రమాదాల బారిన పడుతూ విలువైన తమ ప్రాణాలను పోగొట్టుకోవటమే కాకుండా తమను నమ్ముకున్న తమ కుటుంబాల భవిష్యత్తును కూడా నాశనం చేస్తున్నారని, అదేవిధంగా ఎంతో మంది వివిధ ప్రమాదాలలో అంగవైకల్యానికి గురై జీవితాంతం నరక యాతన అనుభవిస్తూ వారి కుటుంబాలను పోషించుకోవడానికి కూడా సమస్యలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపరిస్తుందని, కావున పాఠశాల దశ నుండి విద్యార్థులు రోడ్డు భద్రత నియమ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలన్న ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ప్రతి పాఠశాలలో విద్యార్థినివిద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని వారు తెలిపారు, అదేవిధంగా పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులు తమ ఇంటి వద్ద తమ కుటుంబ సభ్యులకు రోడ్డు భద్రత చర్యల గురించి, తెలియజేయాలని వారు తెలిపారు, ప్రధానంగా రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించకపోవడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, అధిక వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ సీటు బెల్టు ధరించక పోవడం ప్రమాదాలకు ప్రధాన కారణ మని, కావున ప్రతి ఒక్కరు విధిగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను తూచ తప్పకుండా పాటిస్తూ, హెల్మెట్ ,సీటు బెల్టు ధరించి వాహనాలు నడుపుతూ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని వారు తెలిపారు, అనంతరం




విద్యార్థులతో రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు, ఈకార్యక్రమంలో మునగాల ఎస్ఐ బి.ప్రవీణ్ కుమార్, నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, నూ ప్రజ్ఞాహైస్కూల్ కరస్పాండెంట్ కాచాని కృష్ణమూర్తి, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలి

## - ఎస్టీయు డైరీని ఆవిష్కరించిన ఎం.ఈ.ఓ. పివెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: జనవరి 8మునగాల :**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గురువారం రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం 2026 డైరీని ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు.ఆ సంఘ వాల్ క్యాలెండర్, టేబుల్ పోస్టర్ ను ముకుందాపురం కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.శోభన్ బాబు , నేలమర్రి కాంప్లెక్స్ హెచ్ఎం ఎం.రవికుమార్, ఆవిష్కరించారు.అనంతరం ఎంఈఓ, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లను ఎస్టీయు సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్టీయు మండల అధ్యక్షులు సత్తూరి బిక్షం మాట్లాడుతూ, ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరారు.బకాయిలో ఉన్న ఆరు డీఏలను,పీఆర్సీని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ రాష్ట్ర నాయకులు ఎర్ర అంజన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.అరుణ్ కుమార్, కంచుగంటి వెంకటేశ్వర్లు,మండల ప్రధానకార్యదర్శి జి.సుదర్శన్,శిరీష, శ్రీరామ్ శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# డిండి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా చింతలపూడి భాస్కర్ రెడ్డి డిండి

**దేవరకొండ నీలగిరి వార్త**



డిండి మండల సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడిగా శాంతిగూడెం కాంగ్రెస్ పార్టీ బల పరిచిన గ్రామ సర్పంచ్ చింతలపూడి భాస్కర్ రెడ్డిని గురువారం మండలంలోని సర్పంచులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న సర్పంచులకు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నట్లు తెలిపారు. సర్పంచుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రె స్ అధ్యక్షులు దొంతిని వెంకటే శ్వరరావు, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణనికి విరాళం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జనవరి 8:**



గట్టుప్పల మండలం లోని నామపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయ నిర్మాణనికి ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు,చైర్మన్ ఇరుగు దిండ్ల బాస్కర్, ఫౌండేషన్ డైరెక్టర్ అశోక్ తో కలిసి గురువారం సాయంత్రం గ్రామాన్ని సందర్శించి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పెద్దలతో కలిసి ఆర్థికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయాన్ని త్వరగా పూర్తయ్యేలా చూసే బాధ్యత తమ దేనని హామీ ఇచ్చారు. ఆలయ పూర్తయ్యేంతవరకు అయ్యే ఖర్చులను విరాళంగా అందజేస్తానని చైర్మన్ భాస్కర్ తెలిపారు. గ్రామ ప్రజలు అభినందనలు తెలుపుతూ సంతోషం వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా ఆలయ పెద్దలు చైర్మన్ భాస్కర్ ను, మరియు డైరెక్టర్ అశోక్ ను శాలువా కప్పి సన్మానించారు. వీరి వెంట ఫౌండేషన్ సభ్యులు, అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# మోకిల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## చెట్టును ఢీకొన్న విద్యార్థుల కారు

## నలుగురు ఇక్ఫయ్ విద్యార్థుల దుర్మరణం

**రంగారెడ్డి,జనవరి8 నీలగిరివార్త:**

రంగారెడ్డి జిల్లాలో గురువారం తెల్లవారుజామున ఘోర ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టి బోల్తాపడటంతో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. హైదరాబాద్ ఇక్ఫాయి యూనివర్సిటీ విద్యార్థులు శ్రీ నిఖిల్, సూర్యతేజ, సుమిత్, రోహిత్, నక్షత్ర కలిసి కోకాపేటలో పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఓ స్నేహితుడిని డ్రాప్ చేసి తిరిగి మోకిల నుండి హైదరాబాద్ నగరానికి వస్తుండగా గురువారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా మోకిల పరిధిలోని మిర్జాగూడ వద్ద కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది.. కారు వేగం ఎక్కువగా ఉండటంతో అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టింది. దీంతో వాహనం బోల్తాపడింది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే మృతి చెందారు.

# శకుంతల మృతికి ఎంపీ రవిచంద్ర సంతాపం

**ఖమ్మం, నీలగిరి వార్త జనవరి, 8:**

రఘునాథపాలెం మండల బిఆర్ఎస్ నాయకులు, చింతగుర్తి మాజీ సర్పంచ్ మెంటెం రామారావు తల్లి శకుంతల మృతికి రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన వేడుకున్నారు. మాతృమూర్తిని కోల్పోయి విచారంలో ఉన్న కుటుంబ సభ్యులకు ఎంపీ రవిచంద్ర సానుభూతి ప్రకటించారు.

# ప్రపంచ తెలుగు సభలలో రాణా ప్రతాప్ కు ఘన సన్మానం

- సత్కరించిన త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి
- పలువురు ప్రముఖుల అభినందనలు
- పద్య సాహిత్యంలో విశిష్ట సేవా పురస్కారం

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 8:**

ఏపీలోని గుంటూరు జిల్లా ఏటుకూరు హైవే శ్రీ సత్యసాయి స్పిరిచువల్ సిటీలో జనవరి 3, 4, 5 తేదీలలో 3వ ప్రపంచ తెలుగు మహా సభలను ఆంధ్ర సారస్వత పరిషత్ నేతృత్వంలో ఘనంగా నిర్వహించారు. సభల ముగింపు రోజున సోమవారం ప్రధాన వేదికపై ఖమ్మంకు చెందిన ప్రముఖ కవి వేంకట రాణా ప్రతాప్ ను త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డ, చేతుల మీదుగా మహా సహస్రావధాని కుంభావ సరస్వతి మాడుగుల నాగఫణి శర్మ సమక్షంలో విశిష్ట సేవ పురస్కారాన్ని అందజేశారు. పద్య సాహిత్యంలో ఆయన చేసిన కృషికి వారు పురస్కారాన్ని అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అంతకు ముందు రోజు మహాసభలలో వెంకట రాణా ప్రతాప్ అధ్యక్షతన నూతన సాహిత్య ప్రక్రియల సదస్సులను నిర్వహించారు. ఈ సదస్సులో షాడోలు, మెరుపులు, మణిపూసలు తదితర ప్రక్రియలను పరిచయం చేశారు. వేంకట రాణా ప్రతాప్ తెలుగు సాహిత్యంలో చేస్తున్న కృషిని త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి మహా సహస్రావధాని మాడుగుల నాగఫణి శర్మ, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ తో పాటు పలువురు ప్రముఖులు రాణా ప్రతాప్ ను అభినందించారు.



# ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్ఐ శ్రీకాంత్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

రూ.15000 లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ఐ శ్రీకాంత్ పేకాట కేసులో నిందితుడిని లంచం డిమాండ్ చేసిన ఎస్ఐ శ్రీకాంత్.




# ఈవీఎం గోదాములను పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జిల్లా గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం పరిశీలించారు.కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లా ఈవీఎం గోదాములను కలెక్టర్ తనిఖీ చేసి, ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించి వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ తనిఖీలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ శ్రీకాంత్, నాయబ్ తహసీల్దార్ రంజిత్, తదితరులు పాల్గొన్నారు.




# "ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి మహిళల పట్ల గౌరవంగా ప్రవర్తించాలి

- ఏసిపి సదయ్య, ఎసిపి సత్యనారాయణ.







**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్థానిక ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వరంగల్ ట్రాఫిక్ విభాగము మరియు షీ టీం పోలీసుల సంయుక్త ఆధ్వర్యంలో ట్రాఫిక్ మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఏసీబీ ట్రాఫిక్ సత్యనారాయణ గారు విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి క్షేమంగా వారి వారి గమ్యస్థానం లకు చేరుకోవాలని సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిబుల్ రైడింగ్ ,హెల్మెట్ లేని మరియు లైసెన్స్ లేని ప్రయాణం చేయొద్దని చేసి శిక్షకు గురి కావద్దని ఈ మాసఉత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ మీ మీ పెద్దలకు అందరికీ అవగాహన కలిగించాలని విద్యార్థులను కోరారు .అనంతరం షీ టీం పోలీసులు మహిళలకు మరియు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఏసిపి (క్రైమ్) సదయ్య విద్యార్థులకు షీ టీం యొక్క ఉద్దేశం ఆవశ్యకత తెలియజేస్తూ ఎలాంటి ఈవ్ టీజింగ్, ప్రాబ్లమ్స్ ఉన్నా షీ టీం యొక్క వాట్సాప్ నెంబర్ కు మరియు టోల్ ఫ్రీ నెంబర్ ఫోన్ చేసి మిమ్ములను మీరు రక్షించుకోవాలని, విద్యార్థులు ఈ దశలో ఎలాంటి ఎంటర్టైన్మెంట్ ,ఎంజాయ్మెంట్, ప్రేమ అని తమ కెరీర్ను పాడు చేసుకోవద్దని లక్ష్యంపై గురిపెట్టి ఉన్నత స్థితికి చేరుకున్న తర్వాత మీకు నచ్చిన విధంగా ఉండొచ్చని ఇప్పుడు మాత్రం అందరూ లక్ష్యం వైపే దృష్టి పెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజంగ రెడ్డి ,ట్రాఫిక్ సిఐ సుజాత అధ్యాపకులు డాక్టర్ బి గోపి, డాక్టర్ ఎస్ అనిత, సంజీవ, జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భాష సంస్కృతిక శాఖ భాష సౌజన్యంతో బేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో

- సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీల గోడపత్రిక ను ఆవిష్కరించిన. - వరంగల్ గ్రేటర్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జేబీ కల్చరల్ ఆర్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సాహిత్య సాంస్కృతిక పోటీలకు సంబంధించిన గోడపత్రిక గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తెలంగాణ సంస్కృతి గ్రామీణ వ్యవసాయ జీవన విధానానికి ప్రతిబింబించే సంక్రాంతిని పురస్కరించుకొని సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం పట్ల నిర్వాహకుల్ని రాజనాల శ్రీహరి అభినందించారు. తెలుగు జాతిని తెలుగు భాషని మరుగున పడుతున్న ప్రస్తుత సందర్భంలో ఇటువంటి భాషా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా తెలుగు భాష ఉన్నత్యాన్ని రాబోయే తరాలకు అందించే విధంగా సంస్థ కృషి చేయడాన్ని తోట హరీష్ (తెలంగాణ బులియన్ జ్యువలరీ అండ్ జెంట్స్ ఫెడరేషన్ స్టేట్ జాయింట్ సెక్రెటరీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు) కొనియాడారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు జడల శివ హరిత మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ శనివారం ఉదయం 10 గంటల నుండి వరంగల్ నగరంలోని పోతన విజ్ఞాన పీఠం ఆడిటోరియం నందు వ్యాస రచన (అంశము: ప్రగతి పథంలో దేశాభివృద్ధి) చిత్రలేఖనం (అంశము: సమైక్య భారతి) కవితలు (అంశము: సంక్రాంతి విశిష్టత విశేషము) ముగ్గుల పోటి రంగవల్లులు (అంశము: గొబ్బెమ్మలు హరిదాసు గంగిరెద్దుల, పతంగులు సంక్రాంతి శోభ దృశ్యాలు) పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి అందరికీ ప్రశంసా పత్రంతో పాటు ప్రతిభ కనబరిచిన వారికి ప్రధమ ద్వితీయ తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీల్లో పాల్గొన దల్చిన వారు ఎటువంటి రుసుము లేకుండా పాల్గొనవచ్చునని కాబట్టి మహిళలు విద్యార్థులు కవులు కళాకారులు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో నాట్యాచార్యులు భుజంగరావు, ఎంఎస్ఎ జ్యువెలర్స్ అధినేత ఎండి అమీర్, గరిమెళ్ళ మదన్ రావు, పిఆర్ ప్రసాద్, రజిత, తదితరులు పాల్గొన్నారు.



# మొక్కల పెంపకం యజ్ఞం లాగా చేపట్టాలి

- ప్రతి ఒక్క పెరిగేలా చర్య తీసుకోవాలి
- మొక్కల ప్రయోజనాల పై విద్యార్థులకు అవగాహన ఉండాలి
- భవిష్యత్ తరాలకు ఫలాలు అందేలా మొక్కలు పెరగాలి
- మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు వెల్లడి

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మొక్కల పెంపకం ఒక యజ్ఞంలో చేపట్టాలని మండల తాసిల్దార్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గురువారం స్థానిక పర్యావరణ పరిరక్షణ లో భాగంగా ఎనిమిదో వార్డులోని ప్రాథమికోన్నత పాఠశాలలో గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ ఆధ్వర్యములో మరియు ఎనిమిదవ వార్డ్ సభ్యుడు వంగవేటి పవన్ కుమార్ సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమం మరియు ఎనిమిదవ వార్డులో ఇంటింటికి మొక్కలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మార్వో మాట్లాడుతూ విద్యార్థులు మొక్కల నాటడంతో కాకుండా వాటిని పెరిగేలా చర్య తీసుకోవాలి ఆయన అన్నారు. ప్రతి మొక్క యొక్క ప్రయోజ నాల పై అవగాహన విద్యార్థులకు ఉండాల న్నారు. మీరు నాటే ప్రతి మొక్క భవిష్యత్ తరా లకు ఫలాలు అందేలా చూడాలని ఆయన కోరారు. వచ్చే రెండు నెలల్లో జరగనున్న పరీక్షల్లో అధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అనుకోరారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నడుస్తున్నాయని ఆయన అన్నారు. ఈ పరీక్షలు అత్యధిక మార్కులు సాధించి మంచి గుర్తింపు పొందాలని ఆయన కోరారు.

**- వనజీవి రామయ్యను ఆదర్శంగా తీసుకోవాలి - ఎంఈఓ చలపతిరావు**

వనజీవి రామయ్యను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అబశ్రీశ్రీ ఎంఈఓ చలపతిరావు అన్నారు. మొక్కలు నాటే కార్యక్రమం ఉద్దేశించి విద్యార్థితో మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒకొక్కరు ఒక్కొక్క ఒక్కరు నాటి వాటి సంరక్షణ బాధ్యతను చేపట్టాలని ఆయన కోరారు. ఎన్నో ఒడిదుదుకులను ఎదుర్కొని మొక్క చెట్టు అవుతుందని విద్యార్థుల భవిష్యత్తు కూడా అలానే ఉంటుందని ఆయన అన్నారు. నాటే ప్రతి మొక్క పెరుగుదలకు విద్యార్థులకు కృషి చేయాలని ఆయన కోరారు. వచ్చే పరీక్షల్లో విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలను హై స్కూల్ కు తీసుకురావాలని అనుకోరాదు.

**మొక్కలు నాటకం ప్రతి ఒక్కరి బాధ్యత - ఏపిఎం సురేందర్**




మొక్కలు నాటడం ప్రతి ఒక్కరు బాధ్యత అని ఏపీఎం సురేందర్ తెలిపారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు నాటిన మొక్కలను సంరక్షణకు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. నాటిన ప్రతి మొక్క భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతుందని ఆయన అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు ఆట పాట మొక్కల పెరుగుదల వంటి అంశాలు తెలిసి ఉండాలని ఆయన అన్నారు. ప్రతి విద్యార్థులు చాలెంజిగా తీసుకొని విద్యతో పాటు మొక్క పెరుగుదలకు కృషి చేయాలని కోరారు.

**మొక్కలు నాటుదాం పర్యావరణ కాపాడుదాం - సర్పంచ్ వెంకటలక్ష్మ**

మొక్కలు నాటుదాం పర్యావరణ కాపాడుదాం అని స్థానిక సర్పంచ్ శీలం వెంకట లక్ష్మ అన్నారు. ఒకలాట కార్యక్రమం భాగంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకునే బాధ్యత మనపై ఉంటుందని అన్నారు. విద్యార్థులు తమ చదువుతోపాటు నాటిన మొక్కలను సంరక్షించుకోవాలనే బాధ్యత మనందరిపై ఉంటుందని అన్నారు. విద్యార్థులు చదువులో భాగంగానే మొక్కల పెరుగుదలకు కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దినేని మహేష్, వార్డు సభ్యులు సింధు, ప్రమీల, భాను, ఈశ్వరి, అన్నపూర్ణ, రాంబాయి, ఎలమంద, కోటేశ్వరరావు, వెంకటమ్మ , రోహిత్, వినోద్ సుప్రజ, హైస్కూల్ ఇంచార్జ్ హెచ్ఎం గోవిందరెడ్డి, ఉపాధ్యాయులు గణేష్, ఆదిశేషు, రవి, గ్రీన్ వే ఎన్విరాన్మెంటల్ సొసైటీ అధ్యక్షుడు రవికుమార్, గ్రామ పెద్దలు రేపాకుల సూరయ్య, కె.వి రెడ్డి , నాగేశ్వరరావు, ప్రశాంత్, సందీప్ నరేష్, వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాఖపరమైన సమస్యలపై పరిపాలన విభాగం తక్షణమే స్పందించాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

పోలీస్ అధికారులు, సిబ్బందికి సంబంధించిన శాఖపరమైన సమస్యలపై పరిపాలన విభాగం తక్షణమే స్పందించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగం వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం పరిపాలన విభాగం కార్యాలయములో తనిఖీలు చేపట్టారు. తనిఖీలు సిపిఓ కార్యాలయ మునకు చేరుకున్న కమిషనర్‌కు అధికా రులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ పరిపాలన విభాగం కార్యాలయములోని బడ్జెట్, ఎస్టాబ్లిష్‌మెంట్, పే, జనరల్ సెక్షన్లతో పాటు యం,ఎస్ సెక్షన్లు, ఇన్‌వర్డ్, ఆవుట్ వర్డ్‌లను పోలీస్ కమిషనర్ సందర్శించి సంబంధిత సెక్షన్ అధికారులు నిర్వహిస్తున్న విధులు అలాగే అ సెక్షన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది విధులకు సంబంధించిన పలు రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేసారు. ముఖ్యంగా సిబ్బందికి సంబంధించి శాఖపరమైన సమస్యలపై వచ్చిన దరఖాస్తులపై సంబందిత సెక్షన్ అధికారులు తీసుకుంటున్న చర్యల వివరాలకు చెందిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పరిపాలన విభాగం సజావుగా కోనసాగేందుకు సంబంధిత అధికారులకు పలుసూచనలు అందజేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అధికారుల మధ్య ఏలాంటి అలస్యం లేకుండా ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిపోవాలని, పరిపాలన పరంగా ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి తీసుకరావాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ తనిఖీల్లో అదనపు డిసిపి రవి, పరిపాలన విభాగం ఏ.ఓ సంపత్, సెక్షన్ సూపరింటెండెంట్లు రమేష్,యాకూబ్ బాబా, సంధ్య, జలజ, రమాదేవి,సురేందర్‌తో పాటు ఇతర పరిపాలన సిబ్బంది పాల్గోన్నారు.



# తెలంగాణ జాగృతిలో ఉద్యమ కారుల సంక్షేమ అధ్యయన కమిటీ ఏర్పాటు

- తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలపై ప్రత్యేక దృష్టి
- కమిటీ సభ్యుడిగా ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డికి సారథిగా బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

భవిష్యత్ మ్యానిఫెస్టోకు పునాది తెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపు దిద్దుకునే దిశగా కీలక అడుగులు వేస్తోంది. పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యలను లోతుగా అధ్యయనం చేసేందుకు తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితసుమారు 30 అంశాలతో కూడిన అధ్య యన కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలో ఉద్యమ నాయకుడు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డి సభ్యుడిగా, సారథిగా ఎంపిక చేశారు. తెలంగాణలో ఉన్న వేలాదిమంది ఉద్యమ కారులు ఎదుర్కొంటున్న సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేయడం ఈ కమిటీ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. తెలంగాణ రాష్ట్ర సాధనలో అలుపెరుగని పోరాటం చేసిన ఉద్యమకారుల సంక్షేమం, వారి కుటుంబాల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ జాగృతి సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా నేడు ప్రత్యేకంగా లిఉద్యమకారుల సంక్షేమ అధ్యయన కమిటీ ని ఏర్పాటు చేసినట్లు తెలంగాణ జాగృతి ఒక ప్రకటనలో తెలిపింది. కప్పాటి పాండురంగారెడ్డి నేతృత్వంలో ఈ కమిటీతెలంగాణ ఉద్యమ కారులు ఎదురుకొంటున్న సమస్యలు ప్రభుత్వ హామీలు వారి స్థితి గతులు, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత కూడా నెరవేరని న్యాయ బద్ధమైన అంశాలపై విస్తృతంగా అధ్యయనం చేయనుంది. ఈ అంశాలన్నింటి నీ భవిష్యత్ తెలంగాణ జాగృతి పార్టీ మ్యాని ఫెస్టోలో పొందు పరిచే విధంగా నివేదిక సిద్ధం చేయనున్నారు. మలిదశ ఉద్యమకారుడు మొదటి నుండి తెలంగాణ ఉద్యమంలో మెదటి నుండి జై తెలంగాణ, టిఆర్ఎస్ పార్టీలలో స్థాపించినప్పటి నుండి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినంత వరకు ఉద్యమంలో ఉద్యమ కారుడిగా,ఉద్యమ నాయకుడిగా పనిచేసిన అనుభవం ఉండడం ఉద్యమ కారుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. కవితక్కకు విదేయుడిగా ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది.కమిటీలో ఇతర సభ్యులుఈ కమిటీలో పాందు రంగారెడ్డికి అనుబంధంగా పనిచేయడానికి ననావత్ రాజేష్ నాయక్( ములుగు జిల్లా), బండారు శ్రీనివాస్ గౌడ్ (పెద్దపల్లి జిల్లా), సాలం వీరెందర్ (మేడ్చల్ జిల్లా) వీరిని సభ్యులుగా ప్రకటించారు. తెలం గాణ ఉద్యమ కారుల సమస్యల సాధన ధ్యేయంగా ఈ కమిటీ పని చేయనుందని, వారి పోరాటమే తెలంగాణ జాగృతి భవిష్యత్ కార్యాచరణకు దిశానిర్దేశం చేస్తు oదని పార్టీ వర్గాలు తెలిపాయి. తెలంగా ణలో నూతన ప్రాంతీయ పార్టీగా తెలం గాణ జాగృతి ఏర్పాటవ్వడం ఖాయమనే సంకేతాలు కనిపిస్తున్న తరుణంలో ఈ అధ్యయన కమిటీల ఏర్పాటు రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామంగా మారింది.ఉద్యమకారులు సంక్షేమ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం వచ్చిన సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ ఉద్యమంలో ఎంతో మంది నిస్వార్థంగా పనిచేశారు. వారి త్యాగాలను, వారు పడ్డ కష్టాలను స్మరించుకుంటూ, వారికి అండగా నిలవడమే ఈ కమిటీ ప్రధాన ఉద్దేశం. తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారి ఆదేశాల మేరకుదిశానిర్దేశంతో ఈ కమిటీని నియమించడం జరిగింది." అని పేర్కొన్నారు.

**కమిటీ యొక్క ముఖ్య ఉద్దేశాలు:**



క్షేత్రస్థాయిలో ఉద్యమకారుల ప్రస్తుత ఆర్థిక, సామాజిక స్థితిగతులను అధ్యయనం చేయడం.అనారోగ్యంతో లేదా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఉద్యమకారులను గుర్తించడం.వారికి సంస్థ ప్రభుత్వం తరపున ఎటువంటి సహాయ సహకారాలు అందించవచ్చో పరిశీలించి, సమగ్ర నివేదికను రూపొందించడం. నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కేలా చూడటం.ఉద్యమకారుల సంక్షేమానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ఈ కమిటీ ద్వారా వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

# మహిళల స్వయం సమృద్ధికి సహకారం - టి.శ్రీనివాస్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి సంస్థ మహిళల ఆర్థిక స్వయం సమృద్ధికి, స్వయం ఉపాధికి సంపూర్ణ సహకారం అందిస్తూ ఉందని, సింగరేణి అందిస్తున్న సహకారంతో మహిళలు స్వయం ఉపాధి బాటలో ముందుకు సాగాలని జనరల్ మేనేజర్ కో-ఆర్డినేషన్ మరియు సింగరేణి సేవా సమితి ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్ పేర్కొన్నారు. హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ కేంద్రంగా నిర్వహిస్తున్న ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ లో సింగరేణి సేవా సమితి స్వయం ఉపాధి ఉత్పత్తుల స్టాల్ ను శ్రీనివాస్, సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా ఫ్యాషన్ డిజైనింగ్, బ్యాగుల తయారీ వంటి పలు రకాల ఉపాధి శిక్షణలు పొందిన మహిళలు అనేకమంది స్వయంగా ఉత్పత్తులు చేస్తున్నారని అన్నారు. వస్తువుల విక్రయించడం కోసం, మార్కెటింగ్ మెలకువలు తెలుసుకోవడం కోసం హైదరాబాద్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ వేదికగా గత రెండు దశాబ్దాలుగా సంస్థ సేవా సమితి ఉత్పత్తుల విక్రయ కేంద్రాన్ని నిర్వహిస్తోందని, స్వయం ఉపాధి యూనిట్ల ఎదుగుదలకు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. సింగరేణి అందించే సహకారంతో మరింత వ్యాపార అభివృద్ధి సాధించాలని సింగరేణి భవన్ సేవా అధ్యక్షురాలు శ్రీలత శ్రీనివాస్ కోరారు. మందమర్రి, రామగుండం ఏరియా లకు చెందిన మహిళల స్వయం శక్తి యూనిట్ల వారు తయారు చేసిన వస్తువులను ఈ విక్రయ కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు..




# అంబాల నేటి యువతకు ఆదర్శం

# నివాళులు అర్పించిన పలువురు నేతలు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 8:**

దివంగత హేతువాద సంఘం నేత, కాంగ్రెస్ వాది, గ్రామ అభివృద్ధి ప్రదాత అంబాల నరసయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని హేతువాద సంఘం, సిపిఎం, కాంగ్రెస్, గోపా, గౌడ సంఘం నేతలు అన్నారు. గురువారం కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో అంబాల నరసయ్య సంస్మరణ సభను హేతువాద సంఘం రాష్ట్ర నాయకులు కన్నెబోయిన అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో హేతువాద సంఘం నాయకులు బివి రాఘవులు, కట్టెకోల చిన నరసయ్య, బోగా గిరి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వెంకటరత్నం కొరివి, సిపిఎం మండల కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వరరావు, డివిజన్ నాయకులు బిక్కసాని గంగాధర రావు, బి ఆర్ ఎస్ కార్మిక సంఘం నాయకులు కాసాని నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు టి శ్రీనివాసరావు జి మల్లయ్య, బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగి రమణారావులు అంబాల చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి హేతువాద ఉద్యమంలో చురు కుగా పాల్గొని ప్రజలను చైతన్యవంతం చేయడంలో అహర్నిశలు పాటుపడ్డారన్నారు. గ్రామ అభివృద్ధిలో తన వంతుగా కృషి చేస్తూ ఉన్నత పాఠశాలను తీసుకురావడంతో పాటు గ్రామానికి త్రాగునీరుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలలో తాను భాగస్వామ్యమయ్యాడన్నారు. మూఢ నమ్మకాల విషయంలో ప్రజలను మరింత చైతన్యవంతం చేశాడని వారు పేర్కొన్నారు. గ్రామంలోని యువత చెడు మార్గాన



పట్టకుండా వారికి వెన్నంటే ఉన్నారన్నారు. మొదట ఆస్తికవాదిగా అడుగులు వేసిన అంబాల ఆ తర్వాత కాలంలో హేతువాద ఉద్యమం పట్ల ఆకర్షితుడై చివరి శ్వాస వరకు హేతువాదిగానే తన జీవిత జీవితాన్ని కొనసాగించాడన్నారు.

**గోపా, గౌడ సంఘం నేతల నివాళులు**

అంబాల నరసయ్యకు పలు సంఘాల నేతలు నివాళులు అర్పించారు. ఐఎంఏ రాష్ట్ర నాయకులు, గోపా జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కత్తి నెహ్రూ గౌడ్, కార్యదర్శి మార్కం లింగయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్లపల్లి శేషగిరిరావు, కూసుమంచి మాజీ ఎంపీపీ బొల్లికొండ శ్రీనివాసరావు, ప్రముఖ న్యాయవాదులు ఐతగాని జనార్దన్, విప్లవ కుమార్ తదితరులు అంబాల సేవలను కొనియాడారు ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.

# సింగరేణి అధ్వర్యంలో వైద్య నిపుణుల ఎంపిక

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఆసుపత్రులలో వైద్య నిపుణుల నియామకం కోసం సింగరేణి భవన్ కేంద్రంగా డైరెక్టర్ పర్సనల్ గౌతమ్ పొట్రు నేతృత్వంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఇంటర్వ్యూలకు పెద్ద ఎత్తున అభ్యర్థులు హాజరయ్యారుని కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకు ఉత్తమ వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఆసుపత్రుల్లో ఉన్న ఖాళీలను గుర్తించి భర్తీ కోసం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తామని ప్రకటన ద్వారా తెలిపారు. జనరల్ సర్జన్ నాలుగు పోస్టులు, గైనకాలజిస్ట్ ఏడు పోస్టులు, పిడియాట్రీషియన్ నాలుగు, చెస్ట్ ఫిజీషియన్ మూడు పోస్టులు, ఈ ఎన్ టి సర్జన్ రెండు పోస్టులకు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 74 మంది అభ్యర్థులు హాజరయ్యారని పేర్కొన్నారు. శుక్రవారం మరో నాలుగు విభాగాలలో అనస్థీటిస్ట్ ఏడు పోస్టులు, పాథాలజిస్ట్ ఒకటి, హెల్త్ ఆఫీసర్ మూడు, సైకియాట్రిస్ట్ ఒక్క పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ ప్రభుత్వ వైద్య నిపుణుల బృందం ఈ ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది అని పేర్కొన్నారు. ఈ ఎంపిక బృందంలో జి.ఎం పర్సనల్ ఈ.ఈ, రిక్రూట్మెంట్ సెల్ మురళీధర్ రావు, సీఎంవో కిరణ్ రాజ్ కుమార్, డాక్టర్ సునీల తదితరులు పాల్గొన్నారు.



# గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాల్లో

## - పాల్గొన్న వరంగల్ డిసిసి అధ్యక్షుడు మొహమ్మద్ అయుబ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారం హైదరాబాదులోని గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగినది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి ఎ ఐ సి సి కార్యదర్శి మీనాక్షి నటరాజన్ మరొక కార్యదర్శి విశ్వనాథన్ కార్యక్రమం అతిధి కళ్యాణ్ చక్రవర్తి ఉప ముఖ్యమంత్రి బట్టి తెలంగాణ రాష్ట్ర మంత్రులు కార్యక్రమ నిర్వాహకులు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రథసారథి గౌరవనీయులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఏర్పాటు చేయడం జరిగింది కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి పనికిహార పథకానికి తూట్లు పొ దవడమే కాకుండా మహాత్మా గాంధీ పేరుని కూడా తొలగించడం. ఏహమైనా చర్య. ఇప్పుడు బి వి జి రామ్ జి అనే కొత్త పేరుతో పథకంను రూపొందించి కష్టపడే రైతులను కూలీలను మోసం చేయడమే కాకుండా పని దినాలు తగ్గించి తద్వారా కార్పొరేట్ సంస్థలకు లాభం జరిగే విధంగా ఏదైతే చట్టాన్ని రూపొందించారు దానిని వ్యతిరేకిస్తూ ఈ చట్టం యొక్క లో సువులను గ్రామ గ్రామాన తెలిపే విధంగా ఒక కొత్త కార్యక్రమంలో తీసుకుంటూ పనికి ఆర పథకం ను ప్రజల యొక్క బాగోగుల కోసం కాంగ్రెస్ పార్టీ ఆరోజు ఒక గొప్ప నిర్ణయంతో ప్రజలకు మేలు చేయడం జరిగింది . ఆ విషయంలో గ్రామ గ్రామాన నిరసన తెలుపుతూ



కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకునే వరకు నిరసన కార్యక్రమాలు చేపడుతూ గ్రామ గ్రామాన తీర్మానం చేయవలసిందిగా సూచన చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని సమావేశం అనంతరం కలవడం జరిగింది.

# మున్సిపల్ ఎన్నికలతో కాంగ్రెస్ సన్నద్ధం

- మరోమారు ప్రజల్లోకి వెళ్లేలా ప్రణాళికలు
- ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలకు ప్లాన్
- ఫిబ్రవరి 3 నుంచి 9 వరకు సభల నిర్వహణ
- సభల నిర్వహణ బాధ్యత మంత్రి పొంగులేటికి అప్పగింత

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త**

రాష్ట్రవ్యాప్తంగా మూడు దశల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మరికొన్ని రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం ప్రభంజనం సృష్టించాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అలాగే ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న విమర్శలను తిప్పికొట్టే లక్ష్యంతో అధికార కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. తెలంగాణలోని తొమ్మిది ఉమ్మడి జిల్లాల్లో భారీ బహిరంగ సభలు నిర్వహించనుంది. ఫిబ్రవరి 3 నుంచి 9వ తేదీ వరకు ఈ బహిరంగ సభలు నిర్వహించాలని తేదీలను ఖరారు చేసింది. ఈ బహిరంగ సభల సమన్వయ బాధ్యతను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అప్పగించింది. కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశంలో మున్సిపల్ ఎన్నికలపైనా చర్చించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు తమ పరిధిలో గెలుపు బాధ్యతలు తీసుకునేలా దిశానిర్దేశం చేశారు. వీటిని పర్యవేక్షించే బాధ్యతను రాష్ట్ర పార్టీ ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌తోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కట్టబెట్టింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ములుగు వేదికగా నిర్వహించే బహిరంగ సభకు పార్టీ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీలను ఆహ్వానించాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. మండలాల్లో సైతం ఈ సభలను విస్తృతంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఒక మండలం బాధ్యతను తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు ఆరోపిస్తున్నాయి. అలాగే ఏపీ ప్రభుత్వం అక్రమ నీటి ప్రాజెక్టులు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తోందని.. ఈ వ్యవహారంలో రేవంత్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందంటూ బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు వరుసగా విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విమర్శలు తిప్పికొట్టేందుకు ఈ భారీ బహిరంగ సభలు ఆరు గ్యారంటీలు, మహాలక్ష్మి తదితర పథకాలు అమలును వివరించడం ద్వారా ప్రతిపక్ష విమర్శలు తిప్పికొట్ట వచ్చనే లక్ష్యంలో ఈ కీలక నిర్ణయాన్ని ఆ పార్టీ తీసుకుంది.

# ఖమ్మంలో సిపిఐ మోటార్ సైకిల్ ర్యాలీ

## - ఇంటింటికి సిపిఐ సభ సందేశం: దండి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి జనవరి 8:**

భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా జనవరి 18న జరిగే బహిరంగ సభ జయప్రదం కోరుతూ గురువారం ఖమ్మంలో భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బైపాస్ రోడ్డు సిపిఐ కార్యాలయం వద్ద ర్యాలీని సిపిఐ నగర కార్యదర్శి ఎసెకె జానిమియా జెండా ఊపి ప్రారంభించారు. సిపిఐ కార్యాలయం వద్ద ప్రారంభమైన ర్యాలీ బైపాస్ రోడ్డు మీదుగా బస్ డిపో, మయూరిసెంటర్, పాత బస్టాండ్, జెడ్పిసెంటర్, ఇల్లందు క్రాస్ -రోడ్డు మీదుగా సిపిఐ కార్యాలయంకు చేరుకుంది. ఈ ర్యాలీని ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ జనవరి 18న జరిగే సభ సిపిఐ వందేళ్ల పోరాటాన్ని మరోసారి ప్రజల ముందుకు తేనుందన్నారు. దశాబ్దాల పాటు సాగిన పోరాట చరితను నేటి తరానికి తెలియజేయడంతో పాటు భవిష్యత్తు కార్యాచరణను రూపొందించుకోవడానికి ఈ సభ దోహదప డుతుందన్నారు. లక్ష లాది మంది పాల్గొనే ఈ సభకు సిపిఐ నాయకత్వంతో పాటు ముఖ్యమంత్రి -రేవంత్రెడ్డి కూడా హాజరుకానున్నారని సురేష్ తెలిపారు. వందేళ్ల




ఉత్సవాల ముగింపు సందర్భంగా జరిగే ఈ సభ సందేశాన్ని ఇంటింటికి ప్రతి వ్యక్తికి తెలిపే కార్యక్రమంలో భాగంగా సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామని సురేష్ తెలిపారు. ఈ ర్యాలీలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, తాట వెంకటేశ్వరరావు, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, జిల్లా సమితి సభ్యులు గాదె లక్ష్మి నారాయణ, నూనె శశిధర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి - నానబాల రామకృష్ణ. నాయకులు వరదా నర్సింహారావు, తాటి నిర్మల, బోడా వీరన్న, జ్వాలా నర్సింహారావు, మమత, శంకర్, హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ముస్తాబవుతున్న ఆర్యవైశ్య సంఘ ప్రమాణ స్వీకారోత్సవంఎమ్మెల్యేను ఆహ్వానించిన జిల్లా, మండల అధ్యక్షులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి రంగం సిద్ధమైంది. ఈ నెల 10వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముహూర్తం ఖరారు కావడంతో సంఘ నాయకులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఎమ్మెల్యేకు సాదర ఆహ్వానం:ఈ వేడుకకు విశిష్ట అతిథిగా విచ్చేయాలని కోరుతూ గురువారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావుని ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా, మండల అధ్యక్షులు సిద్ధి శ్రీధర్ గుప్తా నేతృత్వంలో ఎమ్మెల్యేను కలిసి వేడుకకు రావాల్సిందిగా కోరారు.ఘనంగా సన్మానం:తమను కలిసిన సంఘ నేతలను ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా, మండల అధ్య క్షులను ఆయన శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల ఐక్యత, సేవా దృక్పథం అభినందనీయమని కొనియాడారు. ఈ నెల 10న జరిగే ప్రమాణ స్వీకారోత్సవానికి తాను తప్పకుండా హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, సభ్యులు పాల్గొని ఏర్పాట్లపై చర్చించారు.



# పిసిసి అధ్యక్షుని చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త... తేది:-08/012025..**

ఈ రోజు తెలంగాణ ప్రజజ అధ్యక్షులు మరియు శాసనమండలి సభ్యులు శ్రీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను వారి నివాసం లో సంత్ సేవలాల్ మహారాజ్ స్వామీజీ మరియు తిరుమలగారితో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన లితెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి చింతల నిర్మల రెడ్డి ఈ సందర్భంగా పోస్టర్ విడుదల చేసి సంబధించిన విషయాలు వివరించారు. అనంతరం మహేష్ కుమార్ గారికి శాలువతో సన్మానం చేసిబోకేఅందించారుదూసేల్వ తో ఘనంగా సన్మానించారు.



# ఎర్రం శ్రీనివాస్ గురుస్వామిని సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో గురువారం శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ చైర్మన్ ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి జన్మదినం సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి విజయవాడ కనకదుర్గ అమ్మవారి లడ్డు ప్రసాదం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆధ్యాతిక వేత్త వాసవి ఉపాసకులు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం,వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం,వివిధ ప్రత్యేక పూజలు, 1ఫిబ్రవరి ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని,ఎర్రం శ్రీనివాస్ గురుస్వామి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందని అన్నారు



# ఎల్లారెడ్డి మండల్ తాసిల్దార్ సిబ్బందికి మధ్యాహ్నం భోజనం కార్మికుల వినపత్రం ఇవ్వడం జరిగింది

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పెండింగ్ బిల్లులు, ప్రభుత్వం ఇచ్చిన మాట 10 వేల వేతనం, గ్రీన్ ఛానల్ను అమలు చేయాలి! ఈ కార్యక్రమంలో జిల్లా? అధ్యక్షుడు సోఫియా హేమలత సంగీత అంబవ్వ సువర్ణ హుస్సేన్ బి గోపాల్. బసవయ్య రమేష్. మండల బాధ్యతలు పాల్గొన్నారురాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది మధ్యాహ్న భోజన నిర్వాహకులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఒక పక్క బిల్లులు సకాలంలో అందక కార్మికులు అప్పులు చేసి పథకాన్ని నిర్వహిస్తూ అనేక ఆర్థిక, మానసిక క్షోభకు గురవుతున్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పథకం సక్రమంగా నడవలేక పోవడానికి కార్మికులే కారణమని ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తున్నది.జిల్లాకు సుమారు 8 కోట్ల రూపాయల బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్నవి, వెంటనే విడుదల చేయాలి. అదే విధంగా ప్రభుత్వము గ్రీన్ ఛానల్ను అమలు చేయాలి లేదా ఖజానా ద్వారా బిల్లులు ఇవ్వాలి. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారము కార్మికులకు 10 వేల వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము.రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల పేదల విద్యార్థులకు, పౌష్టికాహారంతో పాటు మంచి భోజనాన్ని అందిస్తున్న కార్మికుల పట్ల ఈ ప్రభుత్వము మంచి ఆలోచనతో గతంలో ఇచ్చిన హామీల మేరకు కార్మికులకు నేతనాలు పెంచాలని అదేవిధంగా పౌష్టికాహారంతో పాటు నిత్యవసర వస్తువులు, గ్యాసును సరఫరా చేయాలని కార్మికులకు సామాజిక ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగంలో నిర్వహించాల్సిన మధ్యాహ్న భోజన పథకాన్ని సంట్రలైజ్డ్ కిచన్ విధానము పేరుతోనే ప్రైవేట్ సంస్థ అయిన అక్షయపాత్ర కు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి. మరియు డ్రస్ కోడ్ తో పాటు కార్మికులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ప్రభుత్వమే ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలి. కావున ఈ సమస్యలపై అధ్యయనం చేసి సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నాము. .డిమాండ్స్ -. మధ్యాహ్న భోజన పథకం పెండింగ్లో ఉన్న కోడి గుడ్లు, 9,10వ తరగతుల, 2000/- వేతనం బిల్లులువెంటనే విడుదల చేయాలి.. కేంద్ర ప్రభుత్వము మధ్యాహ్న భోజన కార్మికులకు 600రూగాలు ఇస్తున్నది సమాన పనికి సమాన వేతనం, కనీస




వేతనం 26,000/-లు ఇన్వాలి. మధ్యాహ్న భోజన పథకాన్ని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారము ప్రైవేటు సంస్థలకు ఇవ్వరాదు సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రభుత్వము విరమించుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్లో పెట్టిన ప్రకారం 10,000 రూపాయలు వేతనాన్ని అమలు చేయాలి. విద్యార్థులకు పౌష్టికాహారం అందించలనే లక్ష్యం నెరవేరాలంటే స్లాబ్ రేటు 25 రూాలు ఇవ్వాలి. లేదా విత్యాసర వస్తువులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలి.కార్మికులకు పని భద్రత కల్పించాలి. గుర్తింపు కార్డు ఇవ్వాలి. తహసిల్దార్ ద్వారా ప్రొసిడింగ్ ఆర్డర్లు ఇవ్వాలి. డ్రెస్ కోడ్ అందించాలి. కార్మికులకు 10 నెలల వేతనం ఇస్తున్నారు. 12 నెలలకు ఇవ్వాలి ప్రతి నెల ఐదవ తేదీ రోజునే బిల్లులు, వేతనాలు చెల్లించాలి, రూ.5 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలి. మధ్యాహ్న భోజన పథరానికి గ్రీన్ ఛానల్ ద్వారా విల్లులు వెల్లిందాలి (లేదు) పిఎఫ్ ఏంస్ ద్వారా ఇవ్వాలిమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు పి.ఎఫ్., ఇఎస్.ఐ., సామాజిక ప్రమాద బీమా సౌకర్యము కల్పించాలి.

# ఆరె క్షత్రియులు రాజకీయంగా ఎదగాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శివాజీ వేములవాడలో ఆరే, ఆరె క్షత్రియ జిల్లా సంక్షేమం తరుపున నూతన సర్పంచులకు ఘన సన్మానం ఆరె కులస్తులు రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని అరె సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెట్టుపల్లి శివాజీ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఆరె, ఆర్య క్షత్రియ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సిలువేని మల్లేశం ఆధ్వర్యంలో జిల్లాలోని పలు గ్రామా ఆరె, ఆర్య క్షత్రియ కులానికి చెందిన వారు సర్పంచులు, ఉప సర్పంచులుగా ఎన్నికైన సందర్భంగా వేములవాడ పట్టణంలోని హరిమల గార్డెన్ లో ఘన సన్మానం గావించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా శివాజీ మాట్లాడుతూ రాష్ట్రంలో 10 లక్షలకు పైగా జనాభా కలిగి ఉండగా 8 నుండి 10 నియోజకవర్గాల్లో గెలుపును నిర్దేశించే విధమైన ఓటర్లు కలిగి ఉన్నామని చెప్పారు. గ్రామపంచాయతీ నుండి జరిగే ప్రతి ఏ ఎన్నికైన ప్రతి ఒక్కరు పోటీలో నిలుచని రాజకీయంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. జనాభా ప్రతిపాదికన మనకు రావలసిన ప్రతి హక్కును ప్రభుత్వం ద్వారా రాబట్టుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం నూతనంగా ఎన్నికైన గ్రామాల సర్పంచులు ఇటిక్యాల రాజు, ఎంద్రాల ప్రసాద్, సాండేసారి సౌజన్య -మల్లికార్జున్, కొడేగానీ వెంకటేష్, ఇరువల సౌందర్య మహేందర్, మోహన్



రావు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులతో కలిసి 42 మందిని ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం అధ్యక్షుడు సిలువేరి మల్లేశం, ప్రధాన కార్యదర్శి ఎంద్రాల అశోక్, ఉపాధ్యక్షులు సూరదేవరావు, రాష్ట్ర నాయకులు సూరారం శివాజీ, జెండా రాజేష్ మనోహర్ ఇటికాల లింగయ్య తదితరులు ఉన్నారు.

# ఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల పట్ల నిబద్ధతను మరోసారి చాటిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

నాగిరెడ్డిపేట మండల నిజాంసాగర్ ప్రాజెక్టు ఫోర్షోర్ ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్, ప్రవాహ మార్గంలో అడ్డంకుల తొలగింపు పనులకు రూ. 2.08 కోట్ల వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీలిఎల్లారెడ్డి నియోజకవర్గ రైతుల దీర్ఘకాలిక సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు కీలక విజయం సాధించారు. నాగిరెడ్డిపేట మండల పరిధిలోనిలి నిజాంసాగర్ ప్రాజెక్టు ఫోర్షోర్ ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్, ప్రవాహ మార్గంలో అడ్డంకుల తొలగింపు పనులకు రూ. 2.08 కోట్ల వ్యయంతో తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేసిందిలి. ఈ నిర్ణయం వర్షాకాలంలో ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ వల్ల నష్టపోతున్న రైతులకు భారీ ఊరటనిచ్చింది. వర్షాకాలంలో నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ కారణంగా వ్యవసాయ భూములు ముంపునకు గురై పంట నష్టం వాటిల్లుతున్న నేపథ్యంలో, ఈ సమస్యను మొదటి నుంచే ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. రైతులకు నష్టం కలగకుండా జంగిల్ క్లియరెన్స్ తప్పకుండా సాధిస్తానని రైతులకు ఇచ్చిన హామీని ఆయన నెరవేర్చారు.ఈ అంశాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు శాసనసభ సమావేశాల్లో పలు మార్లు ప్రస్తావించడంతో పాటు, తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి లిశ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారిని స్వయంగా కలిసి, నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ కారణంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ముఖ్యంగా నాగిరెడ్డిపేట మండల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సానుకూల స్పందనతో ప్రభుత్వం ఈ కీలక జీఓను జారీ చేసింది.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల సమయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ వ్యక్తిగతంగా ముంపు ప్రాంతాలను సందర్శించి రైతులతో మాట్లాడి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారులి. ఆ సందర్భంగా రైతులు నిజాంసాగర్ ప్రాజెక్టు ఫోర్షోర్ ప్రాంతంలోని అడవులు తొలగిస్తే భవిష్యత్తులో ముంపు నష్టాన్ని చాలా వరకు నియంత్రించవచ్చని కోరగా, ఎమ్మెల్యే గారు ఇచ్చిన హామీ ఇప్పుడు కార్యరూపం దాల్చింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ, నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ పరిధిలోని రైతుల నుండి ఇది ఎన్నాళ్లుగానో పెండింగ్లో ఉన్న డిమాండ్ అని, ప్రతి వర్షాకాలంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తయితే భవిష్యత్తులో పంట నష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చని, ఇది ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిలో ఒక ముఖ్యమైన మైలురాయిగాలి నిలుస్తుందని పేర్కొన్నారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని సానుకూలంగా స్పందించినందుకు లినీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పనుల సాధనలో కీలకంగా సహకరించిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కృషిని కూడా ప్రశంసించారు.ఈ నిర్ణయంపై ఎల్లారెడ్డి



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

Irrigation & CAD Department - Kamareddy District - Clearing jungle and removal of obstruction along the stream course, contour survey at 1m interval, fixing of FRL and inundation boundary stones in foreshore of Nizamsagar Project in Nagireddypet Mandal - Administrative approval - Accorded – Orders – Issued.

IRRIGATION & CAD (PROJECTS-II) DEPARTMENT

G.O.Rt.No.20 — Dated:07.01.2026
Read:

From the Engineer-in-Chief (General), Hyderabad, Lr.No.ENC(G)/Dy.ENC(G)/DCE(GB)/DEE1/AEE3/Nizam.Project, Dt:11.10.2025.

****

ORDER:

Government keeping in view of the circumstances reported by the Engineer-in-Chief (General), Hyderabad in the reference read above and after careful examination of the matter, hereby accord administrative approval for clearing jungle, removal of obstruction along the stream course, contour survey at 1m interval, fixing of FRL & Inundation boundary stones in foreshore of Nizamsagar Project in Nagireddypet Mandal, Kamareddy District, for an amount of Rs.208.70 Lakhs, subject to the following conditions:

i. The Chief Engineer (I), Kamareddy is responsible for correctness of the quantities, datas and provisions made in the estimate.
ii. Meeting the expenditure within the BE provision to the Department, duly following the orders issued vide G.O.Ms.No.12, I&CAD (P&B) Department, dated:20.02.2016.
iii. Following FRBM norms.

2. The above expenditure shall be debited to the Head of Account:"4700-01 Major Irrigation-107 Nizamsagar Project-25-27-530/531".

3. This order issues with the concurrence of the Finance (WP) Department vide their U.O.No.3406463/278/WP/A1/2025, Dt:22.11.2025.

4. The Engineer-in-Chief (General), Hyderabad shall take necessary action accordingly.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in-Chief (General), Hyderabad.
Copy to:
The Chief Engineer (I), Kamareddy.
The Accountant General, T.S., Hyderabad.
The Director of Works Accounts, Hyderabad.
The Finance (WP) Department.
The P.S. to Hon'ble Minister for Irrigation & CAD Department.
The P.S. to Principal Secretary to Government, I&CAD Department.
SF/SC.

// FORWARDED : : BY ORDER //

SECTION OFFICER

నియోజకవర్గ రైతులు హర్షం వ్యక్తం చేస్తూ, తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించిన .ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషిని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు

# కోర్టులో మహిళా న్యాయవాదులకు ముగ్గుల పోటీలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ముగ్గులు వేసిన మహిళా న్యాయవాదులు కోర్టు సిబ్బంది క్రికెట్ ప్రాక్టీసింగ్ ప్రారంభం న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిన వేములవాడ న్యాయమూర్తులు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు గుడిసె సదానందం ఆదేశానుసారం న్యాయవాదుల సంఘం సాంస్కృతిక క్రీడల కార్యదర్శి గుజ్జే మనోహర్ నేతృత్వంలో గురువారం మహిళ న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ముగ్గుల పోటీలు, పురుష న్యాయవాదులకు క్రికెట్, చెస్, క్యారం, తదితర పోటీలు ప్రారంభమయ్యాయి. మొదటగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా కోర్టు ఆవరణలో మహిళ న్యాయవాదులు ముగ్గులు వేసి వారి నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం కోర్టు ప్రక్కన గ్రౌండ్లో పురుష న్యాయవాదులకు క్రికెట్ ప్రాక్టీసింగ్ జరిగింది. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ జడ్జి అజయ్ కుమార్ జాదవ్, జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి, పాల్గొనగా, ముగ్గుల పోటీలో గెలుపొందిన మహిళ న్యాయవాదుల పేర్లను న్యాయ నిర్ణేతలుగావ్యవహరించిన న్యాయమూర్తులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, విద్యాసాగర్ రావు, బొజ్జ మహేందర్, బీమా మహేష్ బాబు, కనపర్తి రాజశేఖర్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలు

- రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

- గ్రామాలే దేశానికి పట్టు కొమ్మలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణంలో రాజన్న సిరిసిల్ల జిల్లా శ్రీ కృష్ణ బలరామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచిన యాదవ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు ఆత్మీయ సన్మానం నిర్వహించగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు..జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.. అనంతరం సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు..ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు అభినందించారు.. ప్రజలు పలు సందర్భాల్లో ప్రశ్నించే గొంతుకలకు అవకాశం ఇస్తున్నారని అందులో భాగంగా నేడు మీరందరూ గెలిచి రావడం జరిగింది అన్నారు నేడు జరిగే సన్మానం మీపై మరింత బాధ్యత పెంచుతుందని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు పోవాలని అన్నారు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు.. తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు.. కులం ఒక బలం బలగం అని ఇతర కులాలను కలుపుతూ ముందుకు పోవాలన్నారు. మొన్నటి ఎన్నికల్లో చాలామంది బీసీ బిడ్డలు జనరల్ స్థానాల్లో ఎన్నికవ్వడం శుభ పరిణామం అన్నారు.. రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ఢిల్లీ నుంచి నిధులు నేరుగా పల్లెల్లోకి వచ్చేలా చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేశారని తెలిపారు.గత పాలకులు ప్రజల మద్దతుతో గెలిచి మన ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించారని వేములవాడ వెనుకబాడుతనానికి కారణం అయ్యారని పేర్కొన్నారు...ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నాయకత్వంలో వేములవాడ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు... నియోజకవర్గన్నీ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని పేర్కొన్నారుపట్టణంలో 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు రోడ్డు పనులు, 150 కోట్లతో రాజన్న ఆలయ విస్తరణ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు పేర్కొన్నారు.. వేములవాడ పట్టణాన్ని టెంపుల్ సిటీగా మార్చడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.. యాదవులు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. నా గెలుపులో సైతం యాదవులు క్రియాశీలంగా పనిచేశారన్నారు. యాదవుల సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానాని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటి సంతోష్ యాదవ్, జెకె యాదవ్, సంఘ స్వామి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, తిరుపతి బాబు యాదవ్, సిరం ప్రసాద్ యాదవ్, మామిండ్ల పర్శరాములు యాదవ్, కాశవేని మహేష్, మల్లేశం, సత్తయ్య యాదవ్, జక్కుల మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ రజనీకాంత్ కు సన్మానంఅంచలు అంచెలుగా ఎదిగిన రజనీకాంత్

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి వార్త**

కామారెడ్డి జిల్లా కోర్టులో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందూ-ఋ గా నియమితులైన సందర్భంగా గురువారం రోజు బార్ అసోసియేషన్ హాల్లో అడ్వకేట్ రజనీకాంత్ ను సన్మానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ నంద రమేష్. మాజీ ఎంపీటీసీ మెడికల్ రాజు. మరియు సీనియర్ అడ్వకేట్ నాయకులు. తెలంగాణ రాష్ట్ర సమితి కుటుంబాల లక్ష్మణ్ యాదవ్ నాగరాజు గౌడ్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# విశ్వభారతి హై స్కూల్ లో ముందస్తు సంక్రాంతి పండగ సంబరాలు

- సంస్కృతి సాంప్రదాయాలను కళ్ళకు అద్దినట్లు ప్రతిబింబించిన విద్యార్థులు

- ఆకట్టుకున్న విద్యార్థుల ముగ్గుల కైట్ పోటీలు, ప్రదర్శనలు

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని విశ్వభారతి హై స్కూల్ లో ముందస్తుగా సంక్రాంతి పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పర్వదినం ప్రతిబింబించేలా విద్యార్థుల వేషాదరణ అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినిలు ముగ్గులు వేసి అందరిని మెప్పించారు. గాలిపటం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముందుగా విద్యార్థినిలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. అందరికీ ముందస్తుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలలో సంక్రాంతి పండగ ముందస్తుగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్సి రావు ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆలోచనలకు సృజనాత్మకత జోడించిన రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

53వ జాతీయ బాల వైజ్ఞాని ప్రదర్శనలో భాగంగా నేడు కామారెడ్డి లో జరిగిన రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కామారెడ్డి ప్రాంత విద్యార్థులలో నూతన పోకడల పట్ల ఆసక్తిని మరియు ఆవిష్కరణల ఆవశ్యకతను తెలియజేసింది. కామారెడ్డి పరిసర ప్రాంతాలలోని సుమారు 8,000 మంది విద్యార్థులు నేడు ప్రదర్శనను తిలికించి రాష్ట్రవ్యాప్తంగా వచ్చినటువంటి ఎనిమిది వందల ఎనభై ప్రదర్శనలను పరిశీలనాత్మకంగా పరిశీలించి కొత్త ఆలోచనలను తెలుసుకోవడమే కాకుండా తాము కొత్త ఆలోచనలను ఏ విధంగా చేసుకోవచ్చు స్ఫూర్తి పొందడం జరిగింది.ఈనాటి కార్యక్రమానికి గౌరవ కామారెడ్డి శాసనసభ్యులు శ్రీ కాటిపల్లి వెంకటరమణారెడ్డి విచ్చేసి ప్రదర్శనలను తిలకించడమే కాకుండా వ్యక్తిగతంగా ఒక్కొక్క విద్యార్థిని ప్రదర్శన పట్ల అవగాహనను పరిశీలిస్తూ ఆ ప్రదర్శనకు ఆలోచనను ఏ విధంగా పొందారో చర్చించడం జరిగింది.విద్యార్థులను ఉద్దేశించి శాసనసభ్యులు మాట్లాడుతూ అవసరం ఆలోచనను రేకెతిస్తుందని కాబట్టి విద్యార్థులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ తామ ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు పరిష్కారాన్ని ఆలోచించే దిశగా నిరంతరం కృషి సల్పాలని స్ఫూర్తినింపారు. అంతేకాక ముఖ్యంగా వ్యవసాయానికి మరియు ప్లాస్టిక్ వ్యతిరేకతకు అలాగే రాబోవు తరాల సస్యశ్యామలత్వానికి అవసరమైన ఆవిష్కరణలను చేయవలసిన గురుతర బాధ్యత భావి భారత సమాజంగా నేటి విద్యార్థుల పైననే ఉన్నదని ఆ దిశగా ఉపాధ్యాయులు విద్యా వ్యవస్థ పని చేయాలని సూచించారు.నేటి కార్యక్రమానికి దేశ్పాండే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇండియా నుండి మొట్టమొదటగా అమెరికా వెళ్లి ఇంటర్ ప్రిన్యూర్ నో చేపట్టడమే కాకుండా ఎంతోమంది నూతన స్టార్ట్ అప్పులకు ప్రోత్సాహాన్ని అందిస్తున్న



టువంటి కల్నల్ నేటి ప్రదర్శనను సందర్శించి విద్యార్థులను ఉత్తేజపరిచి ఆవిష్కరణల ఆవశ్యకతను దానిని సమాజానికి ఏ విధంగా పరిచయం చేయగలము తెలియజేసినారు అలాగే ఆగస్టు ఫౌండేషన్ ద్వారా పలు కార్యక్రమాలను చేపడుతున్నట్టు ఆగస్ట్రా ఫౌండేషన్ ప్రతినిధి రాజిరెడ్డి విద్యార్థులకు వివరించి వారిలో నూతన ఉత్తేజాన్ని నింపడం జరిగింది .విద్యార్థులు పాఠ్యాంశ కార్యక్రమాల ప్రదర్శనలే కాకుండా సుమారు 25 పాఠశాలల నుండి నమోదైనటువంటి విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకోవడమే కాక ఆలోచన రేకెత్తే విధంగా అంగరంగ వైభవంగా రెండవ రోజు సైన్స్ ఫెయిర్ కార్యక్రమాలు కొనసాగినవి. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా విచ్చేసినటువంటి గైడ్ ఉపాధ్యాయులు జడ్జిమెంట్ కొరకు విచ్చేసిన జ్యూరీ మెంబర్లు విజయ వంతంగా జరిపినారని జిల్లా సైన్స్ అధి కారి సిద్ధిరాములు మరియు జిల్లా విద్యాశాఖ అధికారి రాజు తెలిపినారు.

# నూతన అధ్యక్షురాలిగా తమ్మిశెట్టి మంజుల విజయ్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్వర్యంలో గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మందమర్రి మండల వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలిగా తమ్మిశెట్టి మంజుల విజయ్, ప్రధాన కార్యదర్శిగా గడ్డం మాలతి అనిల్, కోశాధికారిగా గంప శ్రీదేవి అనిల్ లను ఎన్నుకున్నారు. వాసవి వనిత క్లబ్ సంవత్సరం పాటు నూతన కమిటీ సేవలు అందించడం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.వాసవి వనిత క్లబ్ నూతన అధ్యక్షురాలు తమ్మిశెట్టి మంజుల విజయ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మరోమారు అధ్యక్షురాలుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. వాసవి వనిత క్లబ్ అధ్వర్యంలో మునుముందు సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.



# విద్యార్థులను సన్మానించిన సిఐ శశిధర్ రెడ్డి

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

హైదరాబాద్ కృష్ణవేణి టాలెంట్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ సిఐ శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్ విద్యార్థులను అభినందించారు. రెండు రోజుల క్రితం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన రాంటెంకి అశ్వద్, బెల్లం మనస్విలను సి.ఐ శశిధర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా సి.ఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జిల్లాకు పేరు తేవాలని అన్నారు. పాఠశాల డైరెక్టర్ రాం వేణు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతో పాటు క్రీడలలో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గుణవతి, అధ్యాపకులు తిరుమల, బద్రి, గణేష్, శ్రీజ, షరీనా, శివాని, స్పందన పాల్గొన్నారు.



# అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా బాధ్యతలు తీసుకున్న జడల రజనీకాంత్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**




సీనియర్ సివిల్ జడ్జి కోర్టు (ఏ జి పి) అదనపు ప్రభుత్వ న్యాయవాదిగ బాధ్యతలు తీసుకున్న జడల రజనీకాంత్. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు లా మినిస్ట్రీ, సెక్రటరీ పాపిరెడ్డి ఉత్తర్వుల మేరకు కామారెడ్డి జిల్లా కోర్ట్ లో సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో అదనపు ప్రభుత్వ న్యాయవాదిగా జడల రజనీకాంత్ కు లా మినిస్ట్రీ నుండి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉత్తర్వుల ఆదేశానుసారంగా లా మినిస్ట్రీ, సెక్రటరీ ఆదేశాల మేరకు గురువారం జిల్లా కోర్టులో ఏజీపీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ప్రభుత్వ అధికారులకు జిల్లా కలెక్టర్ కి ధన్యవాదాలు తెలిపారు. నాకు కల్పించిన విధులు సక్రమంగా పూర్తిస్థాయిలో నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా ఈ అవకాశం కల్పించినటువ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం!

- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు..

- ఏర్పాట్లు పూర్తి చేసిన సిద్ది శ్రీధర్ బృందం

**ఎల్లారెడ్డి:**



ఎల్లారెడ్డి పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యాయానికి వేదిక కానుంది. ఈ నెల 10వ తేదీ శనివారం రోజున ఎల్లారెడ్డి వైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.ముఖ్య అతిథులు:ఈ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే కె. మదన్ మోహన్ రావు గారు విశిష్ట అతిథిగా హాజరై, నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.సిద్ది శ్రీధర్ సారథ్యంలో..వైశ్య సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సిద్ది శ్రీధర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగనుంది. సంఘం బలోపేతానికి, వైశ్యుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తామని ఈ సందర్భంగా నూతన కార్యవర్గం ప్రకటించింది.కార్యక్రమ ముఖ్యాంశాలు: లి తేదీ: ఈ నెల 10వ తారీకు (శని వారం). లి అధ్యక్షత: సిద్ది శ్రీధర్ (వైశ్య సంఘం అధ్యక్షులు). లి విశిష్ట అతిథి: ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. లి కార్యక్రమం: నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మరియు భవిష్యత్ కార్యాచరణ ప్రకటన.ఈ వేడుకకు నియోజకవర్గంలోని ఆర్యవైశ్య ప్రముఖులు, సంఘం సభ్యులు మరియు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అధ్యక్షులు సిద్ది శ్రీధర్ కోరారు.ఈ వార్తను ఇంకా అద్భుతంగా రాయండి

# మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

జాప్యం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను ఉద్యోగులకు అందించేందుకు కృషి చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ డాక్టర్ కే.గోవర్ధన్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా జిఎం కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో కే. గోవర్ధన్ మాట్లాడుతూ సీ.ఎం.పి.ఎఫ్. పెన్షన్ లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్లు తెలిపారు. కొత్తగా సీ.ఎం.పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్ధతిని తీసుకువచ్చామని అన్నారు. కేంద్ర మంత్రి ఆదేశాలతో జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు. మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని తెలిపారు. కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సందర్భంగా 375 రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్స్ (ఫార్మర్ & సర్వైవర్) సెటిల్మెంట్ కాపీలను సంబంధిత అధికారులకు డాక్టర్ కే.గోవర్ధన్ అందచేశారు. ఈ సమావేశంలో ఏరియా డీ.జీ.ఎం పర్సనల్ అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, ఎస్. శ్రీనివాస రావు, ఎస్.ఎస్.ఓ,లు కే.వరప్రసాద్, ఏ.రాఘవేంద్ర, కే.వెంకటరెడ్డి పాల్గొన్నారు.




# రాజన్న ఆలయ ఉద్యోగి అనిల్ యాదవ్ భౌతిక కాయానికి నివాళులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డిరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మరణించిన రాజన్న ఆలయ ఉద్యోగి అనిల్ యాదవ్"భౌతిక కాయానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్ కిషన్, రఘు రామ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌టి పత్తి విత్తనాలను అడ్డుకోండి

- రాష్ట్రంలోకి రాకుండా చర్యలు తీసుకోండి
- టాస్క్ ఫోర్స్ టీమ్‌లతో నిఘా ఏర్పాటు
- అధికారులకు మంత్రి తుమ్మల దిశానిర్దేశం

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త:**

రాష్ట్రంలో అనధికారకంగా, అనుమతిలేని పత్తి విత్తనాల ప్యాకెట్ల అమ్మకాలను అరికట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. పత్తి విత్తనాల ప్యాకేట్లపై వ్యవసాయశాఖ సంచాలకులతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ అనుమతిలేని హెచ్‌టి పత్తి విత్తనాలను రాష్ట్రంలో అమ్మకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పత్తి రకాన్ని అమెరికాకు చెందిన మోన్సాంటో కంపెనీ కనుగొన్నప్పటికి, ఫీల్డ్ ట్రయల్స్ లో ఫెయిల్ అవడం మరియు దీనివలన పర్యావరణానికి కలిగే అనర్థాలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పత్తి రకానికి అనుమతులు ఇవ్వలేదని మంత్రిగారు తెలిపారు. అయినప్పటికి కొందరు దళారులు తమ ప్రయోజనాల కోసం రైతులకు ఊ÷ు పత్తి విత్తనాలను అనధికారకంగా రైతులకు అంటగడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 20 అధీకృత పత్తి విత్తన కంపెనీలు విత్తనోత్పత్తి చేస్తుండగా, ప్రభుత్వం సర్టి÷డ్ చేసిన మరో 40 వివిధ కంపెనీలు రాష్ట్రానికి పత్తి విత్తన ప్యాకెట్లను సరఫరా చేస్తున్నాయన్నారు. గత సంవత్సరం ఈ కంపెనీల ద్వారా సరఫరా అయిన 1.10 కోట్ల పత్తి విత్తన ప్యాకెట్లను రైతుల కొనుగోలు చేశారన్నారు. కొందరు దళారులు కేంద్ర ప్రభుత్వం బ్యాన్ చేసిన హెచ్‌టి విత్తనాలతో పాటు కల్తీ విత్తనాలను మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల నుంచి తీసుకొచ్చి తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలోని రైతులకు అమ్ముతున్నట్టు గుర్తించామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 52 లక్షల ఎకరాలలో పత్తి సాగయ్యే అవకాశం ఉందని, దీనిని ఆసరా చేసుకొని దళారులు ఊ÷ు విత్తనాలు మరియు కల్తీ విత్తనాలను రాష్ట్రంలోకి తెచ్చే అవకాశం ఉన్నందున, ఈ నెల నుంచే సరిహద్దు ప్రాంతాలలో టాస్క్ ఫోర్స్ టీంలను ఏర్పాటు చేసిన పత్తి విత్తనాల అక్రమ రవాణాలను అరికట్టే విధంగా నిఘా ఏర్పాట్లు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా కో-మార్కెటింగ్ కు సంబంధించి విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ రకం పత్తి విత్తనాలను రైతులు కొనకుండా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా కలుపును తట్టుకుంటుందని, అధిక దిగుబడి వస్తుందని పత్తి విత్తనాలను కొనవద్దని ఈ సందర్భంగా మంత్రి రైతులను కోరారు. ఈ విత్తనాలను వాడటం వలన అధికంగా కలుపు మందు వాడాల్సి వస్తుందని, దీంతో పర్యావరణానికి హాని కలగడంతోపాటు జీవ వైవిధ్యం దెబ్బతిని, ఇతర పత్తి హైబ్రిడ్ లు కూడా కలుషితం అవుతాయని వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సంచాలకులు డా.గోపితో పాటు వ్యవసాయశాఖ అధికారులు మరియు విత్తన కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత నియమాలను ప్రతీ ఒక్కరు పాటించాలి







-హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి:
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం కామారెడ్డిలో రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ తమ పాఠశాలల నుంచి ర్యాలీగా బయలు దేరి నిజాంసాగర్ చౌరస్తా వద్ద చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర రహదారి భద్రత ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించుకుని తల్లిదండ్రులు, సమాజానికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. హెల్మెట్ వినియోగం తప్పని సరిగా చేయాలని కోరారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది రోడ్డు ప్రమాదాలు తగ్గినట్లు తెలిపారు. ఈ సంఖ్య మరింత తగ్గేలా అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు.అనంతరం విద్యార్థులు, వాహన దారులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఎస్పీ రాజేష్ చంద్ర మాట్లాడుతూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్‌తో పాటు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని హెచ్చరించారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి నాగరాణి, విద్యార్థులు,రవాణా శాఖ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# నిరుద్యోగులపై దమనకాండ దారుణం

- ఆందోళన చేస్తున్న వారిపై పోలీసుల దాష్టీకం
- జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన రేవంత్
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త:**

నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లపై రేవంత్ సర్కారు సాగిస్తున్న దమన కాండపై మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా మండిపడ్డారు. నిన్న దిల్‌సుఖ్‌నగర్, నేడు అశోక్ నగర్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న నిరుద్యోగులపై పోలీసులు క్రూరంగా విరుచుకుపడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ నేతలు ఎన్నికలకు ముందు అశోక్ నగర్ లైబ్రరీ చుట్టూ చక్కర్లు కొట్టి పొర్లుదండాలు పెట్టి నిరుద్యోగులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారు. వారి ఉద్యోగ కాంక్షను ఆసరా చేసుకొని, వారిని కాంగ్రెస్ కార్యకర్తలుగా మార్చుకొని ఇంటింటికి తిప్పి ప్రచారానికి వాడుకుని.. అధికార పీఠం ఎక్కగానే అదే నిరుద్యోగ గొంతులపై ఉక్కు పాదం మోపి తొక్కుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. ఇవాళ తెలంగాణలో నిరంకుశత్వం రాజ్యమేలుతున్నది. పోలీసు రాజ్యం నడుస్తున్నది. ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినాక బోడ మల్లన్న అన్నట్లు ఇప్పుడు నిరుద్యోగులకు లాఠీ చార్జీలు, అరెస్టులు, సంకెళ్లను బహుమతిగా ఇస్తున్నారని హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేశారని మండిపడ్డారు. రెండేళ్లలో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నవు..నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నవు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారుగ్రంథాలయాల్లో పోలీసులు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిది. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఈ రోజు గాయపడిన ప్రతి నిరుద్యోగికి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పి తీరాలి. దాడికి బాధ్యులైన పోలీసు అధికారులపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. నిర్బంధాలను ఆపి నిరుద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నిరుద్యోగులను లాకప్ హింసకు గురిచేసినా, బెదిరింపులకు పాల్పడినా బిఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం. అరెస్టు చేసిన నిరుద్యోగ సోదరులను భేషరతుగా తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

# సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మాచారెడ్డికి చేరిన ప్రచార జాత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భారత కమ్యూనిస్టు పార్టీ. సిపిఐ వంద సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మాచరెడ్డికి చేరిన ప్రచార జాత. ఈ జాత సందర్భంగా మాచారెడ్డి చౌరస్తాలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. మాట్లాడుతూ. వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న కమ్యూనిస్టు పార్టీ ఏకైక పార్టీ సిపిఐ అని ప్రజల సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని ఆయన అన్నారు ఇప్పటివరకు వందేళ్లు దాటి పూర్తి చేసుకుందని స్వతంత్ర ఉద్యమంలో సైతం పాల్గొన్నటువంటి పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీని ఆయన అన్నారు అదేవిధంగా మాచారెడ్డి మండలం రైతు లు నిరుద్యోగులు యువకులు ఉన్న బీడీ కార్మికులు ఉన్న మండలం అని అయినా కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి పార్లమెంట్లో ఆమోదం చేసిన చరిత్ర కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అన్నారు అదేవిధంగా గతంలో ఇచ్చినటువంటి హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ అమలు చేయలేవని ఈ సందర్భంగా జనవరి 18వ తేదీన చలో ఖమ్మం ఐదు లక్షలకు ప్రజలతో సిపిఐ నాయకులతో బహిరంగ సభ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు నిరుద్యోగులకు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు అన్నారు అదేవిధంగా ఎల్ఐసి రైల్వే ఆర్టీసీ సింగరేణి ఉత్తర రంగాలను ప్రైవేట్ పరం చేయడంలో కేంద్ర ప్రభుత్వం ప్రజల అభిప్రాయం లేకుండా ముందుకెళ్లడం జరిగిందని వారన్నారు పెరిగిన ధరలను తగ్గించాలని. ఎరువుల ధరలు తగ్గించాలని కార్మికులకు పని భద్రత కల్పించాలని జాత సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్. సిపిఐ జిల్లా సాయ కార్యదర్శి. పి బాల్రాజ్. సిపిఐ జిల్లా నాయకులు దేవయ్య ఈశ్వర్. సిపిఐ మాచారెడ్డి నాయకులు దేవరాజ్ మామిళ్ళ రమేష్ గంగాధర్ సురేష్ ఎల్లయ్య కే మల్లేష్. ఎస్.కె అహ్మద్ శివరాజు ఈ ప్రచార జాత లో పాల్గొనడం జరిగింది.




# ఉపాధి పథకం రద్దు దుర్మార్గ చర్య

- పేదల పొట్టకొట్టే యత్నం చేసిన మోడీ
- అధికారం ఉందని మోడీ ఇష్టారీతి నిర్ణయాలు
- ఉపాధితో పేదరిక నిర్మూలనకు అడుగులు
- పంచాయితీ ఎన్నికల మాదిరే మున్సిపల్ ఎన్నికలకు సిద్దం
- కార్యకర్తలకు సిఎం రేవంత్ రెడ్డి పిలుపు

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త:**

పేదలపై కక్షతో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్నే మారుస్తారా అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. నిబంధనల మార్పు ముసుగులో పథకాన్ని శాశ్వతంగా సమాధి చేయడానికి కుట్ర చేస్తున్నారన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. అధికారం ఉందని మోదీ ప్రభుత్వం ఇష్టారీతిన వ్యవహరిస్తామంటే అంగీకరించం అని అన్నారు. మెజారిటీ ఉందని చట్టసభలను వినియోగించి పేదలను అణచివేస్తామంటే కుదరదు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రను అడ్డుకోవాల్సిన సమయమిదని అన్నారు. ఈ పథకంతో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఇది ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది.2024 ఎన్నికల్లో 400 సీట్లు ఇవ్వాలని భాజపా నేతలు ప్రచారం చేశారు. అన్ని సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్నే మార్చేసేవారు. తద్వారా పేదల హక్కులను కాలరాయాలని చూశారు. కార్పొరేట్లకు దేశాన్ని అప్పగించే ప్రయత్నం చేశారు. ప్రజలను కాంగ్రెస్ అప్రమత్తం చేయడంతో భాజపా 240 సీట్ల వద్ద ఆగిపోయింది. దీంతో రాజ్యాంగాన్ని మార్చాలనే ఆలోచన వాయిదా పడింది. ఓట్లను తొలగించేందుకు ఎస్‌ఐఆర్ తీసుకొచ్చారు. దీని వెనుక పెద్ద కుట్ర ఉందని రేవంత్‌రెడ్డి అన్నారు.ఉపాధి హామీ పథకం వల్ల వెట్టిచాకిరి ఆగిపోయిందని, గ్రామాల నుంచి వలసలు తగ్గాయన్నారు. అలాగే పనికితగ్గ వేతనం డిమాండ్ చేసే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. దేశంలో 80 శాతం మంది ఈ ఉపాధి హామీపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రపన్నుతోందని సీఎం రేవంత్ ఆరోపించారు. పథకం పేరు మార్పు వెనుక ప్రధాని మోదీ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. ఎస్‌ఐఆర్ వెనుక పెద్ద కుట్ర ఉందని.. వీబీ జీ రామ్ జీ (వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్) చట్టాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశామన్నారు. ఉపాధి హామీని రద్దు చేస్తే మళ్లీ వలసలు ప్రారంభ మవుతాయని హెచ్చరించారు.

# ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

- చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు రవాణా సౌకర్యం
- తెలంగాణలో విద్యా విధానంపై సిఎం రేవంత్ వివరణ
- హిమాచల్ విద్యామంత్రి రోహిత్ కుమార్ భేటీలో వివరాలు వెల్లడి

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త:**

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే ప్రీ ప్రైమరీ విద్యా విధానాన్ని త్వరలో తెలంగాణలో అమలు చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్క గురువారం సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఇక్కడి విద్యావిధానంపై వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు తీసుకెళ్లేందుకు రవాణా సౌకర్యాన్ని సైతం కల్పించే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఆయనకు రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని హిమాచల్‌ప్రదేశ్ విద్యాశాఖ మంత్రి రోహిత్ కుమార్‌తో కూడిన ఉన్నతాధికారుల బృందం కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో తీసుకురాబోతున్న విద్యా విధానాన్ని సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి రోహిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దుతున్నట్లు ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. ప్రతి నియోజకవర్గంలో ఏటీసీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ మ్లలెపల్లిలోని ఐటీఐని సందర్శించాలని మంత్రి రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో అమలు కానున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణంపై రోహిత్ కుమార్ ఆసక్తి కనబరిచారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి.. సమగ్ర నివేదికను తమకు అందించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్‌ను హిమాచల్ ప్రదేశ్ మంత్రి కోరారు. అలాగే ప్రభుత్వ విద్యా వ్యవస్థను పటిష్ట పరిచేందుకు రేవంత్ రెడ్డి విజన్‌ను రోహిత్ కుమార్ అభినందనలతో ముంచెత్తారు. ÷ూష్ట్ర విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న సంస్కరణలు, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వివరాలను హిమాచల్‌ప్రదేశ్ మంత్రికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ వివరించారు. 25 ఎకరాల సువిశాల స్థలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు ఒకే చోట మినీ యూనివర్సిటీ తరహాలో రూ 200 కోట్లతో రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు సోదాహరణతో రోహిత్ కుమార్‌కు ముఖ్యమంత్రి వివరించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ తరహాలో త్వరలో తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీని తీసుకురానున్నట్లు ఆయనకు సీఎం రేవంత్ వివరించారు. అందుకు సంబంధించి ఒక కమిటీని నియమించామని.. త్వరలోనే పాలసీని తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ విద్యాశాఖ కమిషనర్ యోగితా రాణా, పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డితోపాటు హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# టెలీమెట్రీల ఏర్పాటులో నిర్లక్ష్యం

- నిధులు దారిమళ్లినా ప్రభుత్వం చోద్యం
- కెఆర్ఎంబి తీరుపై మండిపడ్డ హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి8 నీలగిరి వార్త:**

నదీ జలాల వినియోగంలో లెక్కలు తేల్చే టెలిమెట్రీల ఏర్పాటు విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కృష్ణా జలాల వినియోగ లెక్కలు తేల్చేందుకు టెలిమెట్రీల కోసం కేటాయించిన రూ.4.18 కోట్ల నిధులను కేఆర్ఎమ్‌బీ దారి మళ్లిస్తుంటే తెలంగాణ ప్రభుత్వం చోద్యం చూడటం సిగ్గుచేటు అని పేర్కొన్నారు. ఉద్దేశపూర్వకంగానే టెలిమెట్రీల ఏర్పాటు పక్రియను ఆలస్యం చేస్తూ.. కృష్ణా జలాలను ఏపీ అక్రమ వినియోగానికి తెలంగాణ ప్రభుత్వం సహకరించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్, 2016లో జరిగిన కేఆర్ఎమ్‌బీ సమావేశ నిర్ణయం ప్రకారం తొలి దశలో 18 చోట్ల టెలిమెట్రీ పరికరాలు ఏర్పాటు చేయగా.. రెండో దశలో 9 చోట్ల ఏర్పాటు చేయాల్సి ఉందని.. అవి ఇప్పటివరకూ అమలు చేయకపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. టెలిమెట్రీ ఏర్పాటు కోసం నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శిస్తుంటే ఏపీ ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు?.. ఎందుకు ఏపీ మీద ఒత్తిడి చేయకుండా మౌనంగా ఉన్నట్లు? అంటూ రేవంత్ సర్కార్‌పై మాజీ మంత్రి హరీశ్ రావు నిప్పులు చెరిగారు. కృష్ణా జలాల విషయంలో తెలంగాణ హక్కులను కాపాడాల్సిన ఐఖీఓః.. రాష్ట్ర ప్రభుత్వ అలసత్వాన్ని ఆసరాగా చేసుకుని తెలంగాణకు అన్యాయం చేస్తుంటే ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ, ఏపీ, కేంద్రంలోని బీజేపీ.. మూడు కలిసి టెలీమెట్రిల ఏర్పాటును నిర్లక్ష్యం చేస్తూ తమ రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టెలిమెట్రీలు ఏర్పాటు చేస్తున్నామని ప్రచారం చేసుకోవడమే తప్ప రెండేళ్ల నుంచి కేంద్రం చేసిందేమీ లేదంటూ హరీశ్ రావు ఈ సందర్భంగా పెదవి విరిచారు. సబ్ జ్యూడీస్ అని సాకులు చెప్పే కేంద్రానికి సుప్రీంకోర్టులో కేసు ఉన్నప్పటికీ కేసీఆర్ 18 చోట్ల టెలిమెట్రీలు ఏర్పాటు చేసిన విషయం గుర్తు లేదా? అంటూ సూటిగా ప్రశ్నించారు. పోలవరం- నల్లమల సాగర్ విషయంలో మొద్దు నిద్ర ప్రదర్శించినట్లుగానే, టెలిమెట్రీల ఏర్పాటు విషయంలోనూ రాష్ట్ర ప్రభుత్వం కావాలనే నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమని వ్యాఖ్యానించారు. రూ.4.18 కోట్ల రాష్ట్ర ప్రభుత్వ నిధులను వెంటనే రికవరి అయ్యేలా చేసి, టెలిమెట్రీల ఏర్పాటు పక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హరీశ్ రావు డిమాండ్ చేశారు. కేవలం లేఖలు రాస్తూ కాలయాపన చేయకుండా.. నిధులు సూచిస్తున్నామని రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు కీలక సూచన చేశారు.

# డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో పోలీసుల అవగాహన ర్యాలీ

మార్కాపురం జిల్లానీలగిరి వార్తప్రతినిధి.

శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా మార్కాపురం జిల్లా పోలీసులు విస్తృతంగా కార్డన్, సెర్చ్ కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా ఇంచార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు.మార్కాపురం డిఎస్పీ యు. నాగరాజు ఆధ్వర్యంలో మార్కాపురం సీఐ సుబ్బారావు, సబ్ డివిజన్ పరిధిలోని ఎస్సైలు, సిబ్బంది కలిసి పట్టణంలోని ఎస్టేట్ కాలనీలో కార్డన్,సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 24 మోటార్ సైకిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించి స్థానికులతో మాట్లాడి భద్రతపై అవగాహన కల్పించారు.అదే విధంగా కనిగిరి డిఎస్పీ పి. సాయి ఈశ్వర యశ్వంత్ ఆధ్వర్యంలో కనిగిరి సీఐ యు. శ్రీనివాసులు, పామూరు సీఐ ఎం. శ్రీనివాసరావు కలిసి కనిగిరి టౌన్‌లోని మంగళిమాన్యం కాశిరెడ్డి కాలనీ, బృందావన్ కాలనీ, రాజీవ్ కాలనీ, బీసీ కాలనీ ప్రాంతాల్లో తెల్లవారుజామున కార్డన్,సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 50 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చెక్‌పోస్ట్ నుంచి పామూరు బస్టాండ్ వరకు "డ్రగ్స్ వద్దు బ్రో" అనే నినాదంతో అధికారులు, ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. పామూరు బస్టాండ్‌లో మానవహారంగా ఏర్పడి గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, చట్టపరమైన శిక్షలపై యువత, ఆటో డ్రైవర్లు, వ్యాపారులు, ప్రజలకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు.నేర నియంత్రణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, తమ ప్రాంతాల్లో అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు లేదా డయల్ 112 / 100 కు సమాచారం ఇవ్వాలని అధికారులు కోరారు.



# మహిళల ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు :మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందేందుకు వ్యాపార రంగంలో పద్ధతులను అనుసరించే విధంగా శిక్షణ తరగతులను అందించడం జరుగుతుందని ఐబిసిబి డిపిఎం సంపత్ కుమార్ అన్నారు. కొవ్వూరు పట్టణంలోని వెలుగు కార్యాలయం నందు కొవ్వూరు మండల సమాఖ్య సభ్యులకు ఏపిఎం లకు సీసీ లకు అకౌంటెంట్లకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా డి పిఎం సంపత్ కుమార్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగాలలో రాణించే విధంగా శిక్షణ తరగతుల ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు మహిళ వ్యాపార రంగంలో రాణించి కుటుంబానికి భద్రతగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐబిసిబి ఏపిఎం ఈ శ్రీనుబాబు కొవ్వూరు మండల శాఖ ఏపిఎం కె నిర్మల కుమారి పెరవలి మండల శాఖ ఏపిఎం రామకృష్ణ నల్లజర్ల మండల శాఖ ఏపిఎం శ్యామ్ సీతానగరం మండల శాఖ ఏపిఎం జిలాని దేవరపల్లి మండల శాఖ ఏపిఎమ్ రాయరాం మండల శాఖ నాగేశ్వరరావు మండల శాఖ అధ్యక్షులు పి సుశీల కార్యదర్శి జై భవాని మరియు 51 మండలాల వివోలు సీసీలు అధ్యక్షులు పాల్గొన్నారు



# ఇందిరమ్మ కాలనీకి రోడ్లు, నీళ్లు ఎప్పుడు? కాలనీవాసుల కష్టాలను తెలుసుకున్న కాంగ్రెస్ మైనార్టీ నేత డా. షేక్ మహబూబ్ వలి

మార్కాపురం జిల్లాజనవరి 8
నీలగిరి వార్తప్రతినిధి

మార్కాపురం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ఫేస్‌రౌండు లో మౌలిక సదుపాయాల లేమిపై కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీని సందర్శించి స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.ఇందిరమ్మ కాలనీ ఫేస్‌రౌండు లో సరైన రోడ్డు సౌకర్యం లేక రవాణా పరంగా తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే తాగునీటి సరఫరా లేక ప్రజలు నిత్యజీవితంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని కాలనీవాసులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.2007 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇందిరమ్మ కాలనీగా ఈ ప్రాంతానికి గుర్తింపు లభించింది. అనంతరం ప్రభుత్వాలు మారినప్పటికీ కాలనీ పరిధి విస్తరించి దాదాపు రౌండువేలకు పైగా ఇళ్లు ఏర్పడినప్పటికీ, మౌలిక వసతుల అభివృద్ధి మాత్రం జరగలేదని స్థానికులు వాపోయారు.సరైన రోడ్లు, నీటి సదుపాయాలులేకపోవడంతో కొందరు ప్రజలు కుటుంబాలతో ఇక్కడ నివాసం ఏర్పరచుకోవడానికి కూడా వెనుకంజ వేస్తున్న పరిస్థితి నెలకొందని తెలిపారు. ముఖ్యంగా ప్లాట్ నంబర్లు 637, 688, 639లకు వెళ్లేందుకు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.



ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ, ఇందిరమ్మ కాలనీ ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని, కాలనీవాసులకు మౌలిక వసతులు కల్పించే వరకు కాంగ్రెస్ పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# ఆర్టీసీ డ్రైవర్ల ఫ్యామిలీ కి కౌన్సిలింగ్

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలు సందర్భంగా కొవ్వూరు ఆర్టీసీ డిపోలో గురువారం ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించిన ఆర్టీసీ డిపో మేనేజర్ నాయక్ ఆర్టీసీ ఉద్యోగులకుటుంబ సభ్యులకు ఫ్యామిలీ కౌన్సిలింగ్ నిర్వహించారు డ్రైవర్ల ఉద్యోగానికి వెళ్లేటప్పుడు ఎటువంటి మానసిక ఇబ్బందులు కలిగించకూడదని ఎలాంటి గొడవలు వాదనలు లేకుండా చూసుకోవాలని ఇంటి నుండి వెళ్లేటప్పుడు ప్రశాంతంగా సంతోషంగా వెళ్లేలా చూడాలని నిద్రలేమి అలసటగా ఉన్నప్పుడు విశ్రాంతి తీసుకోమని ప్రోత్సహించాలని వారు పోషకాహారం తీసుకుండేలా చూడాలని రోడ్డు భద్రత అనేది కేవలం డ్రైవర్ బాధ్యతే కాదని ఆ కుటుంబ సభ్యులు ఇచ్చే మానసిక మద్దతుపై కూడా ఆధారపడి ఉంటుందని ఆర్టీసీ డిపో మేనేజర్ నాయక్ తెలిపారు ఆర్టిసి ఉద్యోగులకు కుటుంబ సభ్యులకు డ్రైవర్లను ఫ్రూట్స్ అందజేసి వారిని సత్కరించారు.



# ఎబిఎన్ పీఆర్ఆర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే






కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : కళాశాలలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించుటకు ఎబిఎన్ పిఆర్ఆర్ కళాశాల ఎప్పుడు ముందుంటుందని, విద్యార్థులకు చదువుకు అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నామని కొవ్వూరు ఎబిఎన్ & పిఆర్ఆర్ కళాశాల చైర్మన్ డా అల్లూరి ఇంద్రకుమార్ అన్నారు. గురువారం కళాశాలలో ప్రధమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతము పలుకుతూ , ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం విద్యార్థులు నిర్వహిస్తున్న ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇంద్రకుమార్ మాట్లాడుతూ కళాశాలలో ప్రధమ సంవత్సరం ప్రారంభం నుండే ప్రాంగణ ఎంపికలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి, జీవితంలో స్థిరపడి మీ తల్లి తండ్రులకు, అధ్యాపకులకు కళాశాలకు మంచి పేరు తేవాలి అని అన్నారు. ఈ కార్యక్రంములో కళాశాల ప్రిన్సిపాల్ డా రామ్మోహన్, వైస్ ప్రిన్సిపాల్ డా వై రమేష్, పీజీ డైరెక్టర్ డా.సి హెచ్ చలపతి రావు, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ ఎ రాణి, ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఎం జయశ్రీ ఎం మానస ఎం సతీష్ కే జి ఎం ఎస్ వినయ్, డి రోహిత్, అబ్దుల్ సత్తార్ బెగ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమములో దనుకొండ లిఖిత చేసిన కూచిపూడి కళాప్రదర్శన అలరించింది. విద్యార్థులు ఆటపాటలతో అలరించారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ప్రారంభం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మహిళలలో ముగ్గులు పోటీలు చైతన్యం కల్గిస్తాయని తాళ్లపూడి ఏ.పి.ఓ రమాదేవి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ లు పేర్కొన్నారు. వీరు పోటీలను ప్రారంభించారు. గురువారం తాళ్లపూడి మండల ప్రెస్ క్లబ్ అద్వర్యం లో న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా, మహిళలకు, విద్యార్థినీ లకు ముగ్గులుంపోటీలు నిర్వహించారు. సుమారు 50 మంది పోటీలలో పాల్గొన్నారు. సీనియర్స్, జూనియర్స్ లను రెండు విభాగాలుగా పోటీలు నిర్వహించారు.లేఅవుట్ ప్రతినిధులు కె. శివరామ కృష్ణజుత్తిగ శ్రీనివాస్, ఎస్.షరీఫ్, చప్పిడి శ్రీనివాస్, అప్పన సురేష్, ఆర్.వీరాస్వామి, కె.హనుమాన్ ప్రసాద్ లు పోటీలు ప్రారంభంలో పాల్గొని విన్నర్లును అభినందించారు. ఏ.ఓ రుచిత, ఏ.పి.ఎం మంగాయమ్మ, ఎం.ఈ.ఓ బాలామణి, ఏ.పి.ఓ రమాదేవి పోటీలను పరిశీలించి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.



# ఎంఎస్ఎంఈ అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన గొర్రిపూడి వాసి నల్లే ప్రసన్నకుమార్

కరప, జనవరి 8
నీలగిరి వార్త ప్రతినిధి

జనసేన పార్టీ సిద్ధాంతాలను నమ్మి, ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతి కోసం అంకితభావంతో పనిచేసిన నిబద్ధత గల కార్యకర్తలకు సముచిత స్థానం దక్కుతుందని నల్లే ప్రసన్నకుమార్ నియామకం మరోసారి నిరూపించింది. తూర్పుగోదావరి జిల్లా కరప మండలంలోని గొర్రిపూడి గ్రామానికి చెందిన ప్రసన్నకుమార్, గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు డైరెక్టర్‌గా అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎంఎస్ఎంఈ బోర్డు చైర్మన్ టి. శివశంకర్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రసన్నకుమార్ చేపట్టిన ఈ నూతన బాధ్యత రాష్ట్రంలోని చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధికి కొత్త ఊపునిస్తుందని ఆకాంక్షిస్తూ వారు ఆయనకు జ్ఞాపికను అందజేసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పటి నుండి వెన్నంటి ఉండి, క్షేత్రస్థాయిలో జనసేన జెండాను మోసిన ప్రసన్నకుమార్ సేవలను గుర్తించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయనకు ఈ కీలక పదవిని కట్టబెట్టారు. సామాన్య కార్యకర్తలకు సైతం ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తూ, పారిశ్రామికా భివృద్ధిలో వారి మేధోశక్తిని ఉపయోగించుకోవాలనే సంకల్పంతో ఈ నియామకం జరిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తిగా, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లపై అవగాహన ఉన్న ప్రసన్నకుమార్ నియామకం ఎంఎస్ఎంఈ రంగానికి ఎంతో మేలు చేకూరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రసన్నకుమార్ ఈ బాధ్యతలు చేపట్టిన విషయం తెలియగానే గొర్రిపూడి గ్రామంలోనూ, పార్టీ శ్రేణుల్లోనూ పండుగ వాతావరణం నెలకొంది. గొర్రిపూడి నీటి సంఘం అధ్యక్షుడు జోకా తాతాజీతో పాటు జనసేన ముఖ్య నాయకులు బోగిరెడ్డి కొండబాబు, అనుకుల రాంబాబు, పుణ్యమంతుల అన్నవరం తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పుణ్యమంతుల తాతాజీ, యాళ్ల పండు, పుణ్యమంతుల సత్తిబాబు, కామూరి సురేష్,




బుజ్జి, గండి శ్రీను వంటి నాయకులు ప్రసన్నకుమార్ నాయకత్వంపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ఆయన ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈ రంగానికి నూతన జవజీవాలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు చిన్న పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రసన్నకుమార్ తనవంతు ముద్ర వేస్తారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

# అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అధికారులుచర్యలుతీసుకోవాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సంక్రాంతి పండుగ సంబరాలలో భాగంగా గ్రామాలలో కోడిపందాలు, గుండాట లు నిర్వహించడం చట్ట రీత్యా నేరమని, అవి జరగ కుండా అధికారులు తీసుకోవలసిన చర్యలు పై తాసిల్దార్ లక్ష్మీ లావణ్య ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మండల స్థాయి కమిటీ కి తహసిల్దార్ అధ్యక్షతన, ఎంపీడీఓ, స్టేషన్ హౌస్ ఆఫీసర్ లతో మండల లెవెల్ కమిటీ సమావేశం అయ్యింది.

